


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 15 మార్చి 2023

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం 217 వ రోజుకు చేరుకుంది.ఈ దీక్షకి కలకుంట్లకొమురయ్య, బందెలయదగిరి కటకంనగేష్, కటకంపెద్దవెంకటేశం, బొద్దులవెంకటేశం ,బీర్రువెంకటేశం , వడ్లకొండనారాయణ, కటకం ప్రశాంత్, గోట్టిపాములశ్రీనివాస్ గుర్రంసిద్దిరములు , లెల్లెపటిపాపిరెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ- ఆలేరు

ఆలేరు మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం మండల కార్యదర్శి కాసుల నరేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రెండవ బహుమతి జయం జె .స్కూల్ లెక్కల సంజనకు మూడవ బహుమతి ప్రగతి స్కూల్ విద్యార్థి శ్రీరాముల యశ్వంత్‌కు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందుల నాగరాజు, స్కూల్ హెడ్మాస్టర్ జయ ,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మోడీ మరో ఔరంగాజేబులా మారాడు



- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి**

నవతెలంగాణ- వేములపల్లి

కేంద్రంలో మోడీ మరో ఔరంగజేబు లా మారారని ,వివిధ రకాల పన్నులు వేసి ప్రజలను వేధిస్తున్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరువుపల్లి సీతారాములు ,మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మించిన సీపీఐ(ఎం) నూతన కార్యాలయ భవనాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చెరుపల్లి, నంద్యాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సంపదను ఆదాని, అంబానీలకు దోచి పెడుతున్నారన్నారు. వివిధ రకాల అత్యవసర వస్తువులపై పన్నులు పెంచడంతో సామాన్యులు జీవించడం కష్టంగా మారిందన్నారు. ప్రజల కష్టం తెలిసిన ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించే బీజేపీ ప్రభుత్వాన్ని అణగదొక్కే బాధ్యత అందరిపై ఉందన్నారు. సామ్యవాదం గురించి మాట్లాడకపోతే భవిష్యత్తు లేదన్నారు. దేశం ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళుతుందని మేధావులు తెలియజేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని శ్రేణులు ఏకం కావాలని ఎర్రజెండా వైభవాన్ని నిలబెట్టుకోవాలన్నారు. తోపుచర్లలో ఎన్నో పోరాటాలు చేసిందని ,మద్దతు ధర, లిఫ్టులు, వరద కాలువ, మంచినీరు ,మౌలిక వసతులపై ఉద్యమించిందన్నారు.సీపీఐ(ఎం) కార్యాలయాలు ఉద్యమాలకు కేంద్రాలుగా, సమస్య పరిష్కారాలకు నిలయంగా నిలువాలన్నారు.

హోల్ సెల్‌గా దేశాన్ని అమ్మేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది: జూలకంటి

దేశాన్ని హోల్ సేల్‌గా అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు పూర్తవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నల్లధనం



తెప్పిస్తానని ప్రజల ఖాతాల్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని హామీ ఇచ్చిందన్నారు. కానీ నల్లధనం ఉన్న వారంతా కేంద్ర ప్రభుత్వం చుట్టూ భజన చేస్తూ స్నేహితులుగా మారారన్నారు .రైతులకు అనుకూలమైన చట్టాలు తెస్తామని మూడు నల్ల చట్టాలు తెచ్చారని వాపోయారు. 13 నెలలు లక్షల మంది పోరాటాలు చేయగా 750 మంది రైతుల ప్రాణాలు పోగా నల్ల చట్టాలు వెనక్కి తీసుకున్నారు. అంతే కాకుండా కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చారని 12 గంటలు పని చేయాలని, సమ్మె



చేయవద్దని, సంఘాలు పెట్టవద్దు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చారన్నారు. ధరలు పెరిగి సామాన్య జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 65 లక్షల కోట్ల అప్పు



ఉండగా కోటి 35 లక్షల కోట్ల అప్పు పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను అమ్మేశారన్నారు. 135 కోట్ల ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే దేశ సంపదను అమ్మేస్తూ ధరలు పెంచి, నిరుద్యోగాన్ని మిగిల్చారన్నారు .ప్రజల మధ్య ఐక్యతను పెంచకుండా చీలికలు తెచ్చి విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు.



బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసే పార్టీలపై, ప్రభుత్వాలపై, పాత్రికేయులపై దాడి చేస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. అలాంటి ప్రభుత్వాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.బీజేపీని ఎదుర్కోవడానికి రాష్ట్రంలో కొన్ని సందర్భాల్లో కొన్ని పార్టీలతో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఒత్తిడి తెస్తున్నామన్నారు. కేంద్రంపై చేస్తున్నయుద్ధం నెగ్గాలంటే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఎంకు తెలియజేశామన్నారు. రాబోయే కాలం ఉద్యమాల, ఎన్నికల , పోరాటాల కాలమన్నారు. ప్రతి కార్యకర్తా సైనికుల ముందుండి పనిచేయాలన్నారు. మాడుగుల పల్లి కేంద్రంగా మూడు నియోజకవర్గాల్లో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను గ్రామ గ్రామాన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, గౌతంరెడ్డి, తుమ్మల పద్మ, నారాయణరెడ్డి, శ్రీనివాస్, శ్రీకర్ ,గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పంచాయతీ కార్మికుల వేతన వెతలు..!

- ఇబ్బందుల్లో మల్టీపర్పస్ వర్కర్లు
- 6 నెలలుగా వేతనాల్లేవు
- ఏండ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత కరువు



నవతెలంగాణ -నల్లగొండ

పల్లెల్లో పంచాయతీ కార్మికులు లేకుంటే పారిశుద్యం అస్తవ్యస్తంగా తయారవుతుంది. నిత్యం గ్రామాల్లో చెత్తా చెదారం సేకరించి డంప్ యార్డులకు చెత్తను తరలించడంలో పంచాయతీ కార్మికులదే కీలకపాత్ర. వారు లేనిదే గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండవు. కానీ అలాంటి వారి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని కార్మికులు వాపోతున్నారు. నెలానెలా సరిగా వేతనాలు అందక తీవ్రఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్లగా మార్చి వారికి నెలనెలా వేతనం రూ.8,500 అందిస్తోంది. కానీ అవి సరిగా అందకపోవడంతో అనేక అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.

జిల్లాలో 844 గ్రామపంచాయతీలుండగా, వాటి పరిధిలో 2700 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. అనధికారికంగా మరో 300మంది విధులు నిర్వహిస్తున్నారని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. వీరిని మల్టీపర్పస్ వర్కర్లుగా పిలుస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మొదలు, ఆయా జీపీ కార్యదర్శులకు సహాయకారులుగా, పన్నుల వసూళ్లు, విద్యుత్ సమస్యలు, ట్రాక్టర్‌నడపడం, నర్సరీ, డంప్‌యార్డు, శ్మశానవాటిక, తాగునీరు, ఇలా గ్రామాల్లో ఏ పనులు ఉన్నా వారే చేయాల్సి ఉంటుంది. వీటికి తోడు పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండడం లాంటి పనులు తలకు మించిన భారం అవుతోంది. అయినా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నా సకాలంలో వేతనాలు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

వేతనాల కోసం తప్పని ఎదురు చూపులు

జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు 6నెలలుగా వేతనాలు అందడం లేదని కార్మిక సంఘం నాయకులు చెబుతున్నారు. దీంతో ఎదురుచూపులు తప్పడం లేదు. నెలకు వారికి రూ.8,500 అందిస్తుండగా పనికి తగిన వేతనం అందడం లేదని, నెలనెలా వేతనాలు అందక పోవడంతో అనేక అవస్థలు పడుతున్నట్టు వారు పేర్కొంటున్నారు. దీనికి తోడు ఉద్యోగ భద్రత లేదు. గ్రామాల్లో జనాభా ప్రకారం 500మంది జనాభాకు ఒక్క కార్మికుడు విధులు నిర్వహించాల్సి ఉండగా, జనాభా ఎక్కువ ఉన్న జీపీల్లో పని భారం ఉంటోందని వాపోతున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి తమకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచా యతీ కార్మికులు కోరుతున్నారు.

వేతనాలు సకాలంలో చెల్లించాలి..

మల్లేష్(అనంతారం) (పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్)...



గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నెలనెలా వేతనాలు అందజే యాలి. జిల్లా యంత్రాంగం పంచాయతీ కార్మికుల పట్ల చిన్నచూపు తగదు. కార్మికుల మందిరం వేతనంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. అలాంటి వారికి తీవ్రఇబ్బదులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం కార్మికులకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలి.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు అందజేయాలి. మల్టీపర్పస్ ను రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలి. జీవో 60 తో మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచిన విధంగా గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు పెంచాలి. లేనియెడల భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలు నిర్వహిస్తాం.

రెండో రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లోనే నివాసం



నవతెలంగాణ-దేవరకొండ

గుట్టల మీద గుడిసెలేసుకుని నివాసముంటున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో ఆ ఇండ్ల తాళాలు పగలగొట్టి జొరబడ్డ కాలనీవాసులు రెండవ రోజు మంగళవారం ఇండ్లలోనే నివాసం ఉన్నారు.దేవరకొండ పట్టణంలోని 6 వ వార్డులోని డ్రామా కాలనీకి చెందిన 30 కుటుంబాలు ,16వ, 19వ, వార్డుకు చెందిన మరో 10 కుటుంబాలు సోమవారం పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్నారు.రాత్రి అక్కడే వంట చేసుకుని బస చేశారు.తమకు డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.మంగళవారం ఉదయం గృహాల కిటికీలు ధ్వంసం చేస్తున్నారంటూ పోలీసులకు సమాచారం అందడంతో రెవెన్యూ, పోలీసుల యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పారు.డబుల్ బెడ్ రూమ్ గృహాలకు ఎలాంటి నష్టం వాటిల్లినా మీరే బాధ్యులని సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు.అరెస్టు చేసేందుకు పోలీసు బలగాలతో డబుల్ బెడ్ రూమ్ స్థలానికి పోలీసులు చేరుకున్నప్పటికీ కాలనీవాసులు తమను అరెస్టు చేసినా సరే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేయమని భీష్మించుకూర్చున్నారు.దీంతో తహసీల్దార్ రాజు, ఆర్ఐ వెంకట్ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు.వారి నుండి ఆధార్ కార్డు నెంబర్‌తో సహా మళ్లీ దరఖాస్తులను తీసుకున్నారు.సర్వే నిర్వహించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.అయినప్పటికీ అక్కడే కూర్చొని నిరసన తెలిపారు.తాము మాత్రం గృహాలను ఖాళీ మాత్రం చేయబోమని భైఠాయించారు.గృహాలకు నష్టం వాటిల్లేలా ప్రవర్తిస్తే కఠినచర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు, సీఐ, హెచ్చరించారు.సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆందోళనలు,నిరసనలు, చేసి ఇబ్బందులకు గురికావొద్దన్నారు.దేవరకొండ ఎస్ఐ సతీష్, కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు, డిండి ఎస్ఐ యాదయ్యలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు

- **మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించొచ్చని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అరోరా జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు భవిష్యత్‌లో జరగబోయే కామన్ ఎగ్జామ్లకు విద్యార్థులలో భయాన్ని పోగొట్టడం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్యయనపోరాట నినాదంతో విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపడం కోసం ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించారని తెలిపారు.దేశంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి నూతన జాతీయ విద్యావిధానం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేట్ యూనివర్సిటీలో బిల్లును తీసుకొచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులను దూరం చేయడం కోసం బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. భవిష్యత్‌లో పేద మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడావత్ రవినాయక్, మంగారెడ్డిగౌతమ్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటిశంకర్,గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్,మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కొర్రా సైదానాయక్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వదూద్, జగన్‌నాయక్, తరుణ్, సమ్మ, పిలుట్ల సైదులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తా

- **ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**


నవతెలంగాణ-మిర్యాలగూడ



జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు,ఆర్డీఓ చెన్నయ్య హామీ ఇచ్చారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కరరావు ఆర్డీవో చెన్నయ్యలకు వినతిపత్రాలు అందజేశారు.మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములను గుర్తించి తక్షణమే పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా సర్వేయర్ బాలాజీనాయక్‌ను వారు ఆదేశించారు.అర్హులైన జర్నలిస్టుల జాబితాను ఇవ్వాలని సూచించారు. త్వరలోనే అందరికీ ఇండ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు జర్నలిస్టుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు.వినతిపత్రాలు అందజేసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు ఖాజా హమీదుద్దీన్,జిల్లా అధ్యక్షులు ఆయూబ్, రాష్ట్ర నాయకులు జి.వెంకన్న, మహేష్,ఖాజానజిమోద్దీన్, కిషోర్, యాదగిరి, నాగరాజు అరుణ్, రమేష్,నాగాచారి, మంద సైదులు, జయరాజు, రామకృష్ణ, అస్లాం, నాగయ్య,, నాసరోద్దీన్, బాస్కర్, వేణు, బాలాజీ, రామకృష్ణ, రంగ శ్రీను, మట్టయ్య, వెంకట్, శ్రీను నాయక్, ప్రసాద్, శ్రీను, వసీం, హరీష్, బాబు, శ్యామ్, సైదులు, నర్సింహ ఉన్నారు.స్థలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చే సమయంలో ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే విద్యాసంస్థల ముందు పెద్దఎత్తున ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు. యంఏ.హంజఖాద్రీ, ఎద్దు ప్రవీణ్, కొండలు, రాము, నాగార్జున, మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మత్స్యకార్మిక సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-మునగాల



ఎట్టకేలకు మండల పరిధిలోని కలకోవ గ్రామంలో మంగళవారం మత్స్యకార్మిక సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.3 పర్యాయాలుగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికలు తాజాగా హైకోర్టు ఆదేశాలతో అధికారులు ఎన్నికలు నిర్వహించారు. పోలీసులు గ్రామంలో 144 సెక్షన్ విధించి ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు ఉదయం ఎనిమిది గంటలకే ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది.మొత్తం 42 మంది సభ్యులు ఉన్న సహకార సంఘంలో ఇద్దరు సభ్యులు మరణించారు.ఇంకా 40 మంది సభ్యులు ఎన్నికలకు హాజరు కావాల్సి ఉండగా 34 మంది మెజారిటీ సీపీఐ(ఎం) సభ్యులు హాజరయ్యారు. కొంతమంది బీఆర్ఎస్ సభ్యులు ఎన్నికకు గైర్హాజరయ్యారు.మత్స్య సహకార సంఘంలో 9 మంది డైరెక్టర్లను ఎ న్నుకోవాల్సి ఉంది.ఎన్నికలకు హాజరైన సభ్యుల్లో 9 మంది నామినేషన్లు వేశారు.నామినేషన్ వేసిన అభ్యర్థులకు మరోవర్గం నుంచి పోటీ లేకపోవడంతో 9 డైరెక్టర్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. అనంతరం ఎన్నికల నియమావళి ప్రకారం నూతనంగా ఎన్నికైన 9 మంది డైరెక్టర్లు,అధ్యక్షుడిగా అనంత గురవయ్యను,ఉపాధ్యక్షుడిగా పాతకోట్ల లింగయ్య,కార్యదర్శిగా బుర్రి బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మత్స్య సహకార సంఘానికి డైరెక్టర్లుగా పోటీ నామినేషన్లు వేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎన్నికల నియమా వళి ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు ఎన్నికల అధికారి డి.నాగేశ్వరరావు తెలిపారు.ఎన్నికల సందర్భంగా కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, మునగాల సీఐ ఆంజనేయులు, ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, పలువురు ఎస్సైలు, 120 మంది ప్రత్యేక పోలీస్ సిబ్బంది ప్రహరా మధ్య ఎన్నికలను సజావుగా నిర్వహించారు.ఎన్నో రోజులుగా వివాదంలో ఉన్న కలకోవ మత్స్య సహకార సంఘం చెరువు ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చేసిన కృషి ఫలించింది.

దళితులు విజ్ఞానంతో ముందుకెళ్లాలి

నవతెలంగాణ-నిడమనూరు

దళితులు విజ్ఞానంతో ముందుకెళ్లాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని వెనిగండ్ల గ్రామంలో దళిత గ్రామీణ చైతన్య సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న రాజ్యం రావాలంటే విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు.నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో దళిత గ్రామీణ చైతన్య సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అనంతరం గ్రామంలో అంబేద్కర్ బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణయ్య,విక్రమ్, ప్రసాద్, యాకోబు, రాములు,నరేందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. వేసవికాలం ప్రారంభమైనందున డ్రైవర్, కండక్టర్లు ,మెకానికులకు, ఇతర ఉద్యోగుల ఆరోగ్య దృశ్య ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతిరోజు మజ్జిగ అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. వేసవికాలం పూర్తయ్యే వరకు అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ బోర్డు పాండురంగ చారి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

22నుంచి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ అకాడమీలో ఈనెల 22 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీ హర్ష, రామకృష్ణ పేర్కొన్నారు.మంగళవారం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి చేత టోర్నమెంట్ పోస్టర్లను ఆవిష్కరింప చేసి మాట్లాడారు.టెన్నిస్‌బాల్‌తో జరిగే పోటీల్లో మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి 50వేలు అందించనున్నట్టు పేర్కొన్నారు.ఆసక్తి గల క్రికెట్ టీంలు ఈ నెల 21లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, జానీ, తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి



- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- దామరచర్ల

యాదాద్రి పవర్ ప్లాంట్ రైల్వే లైను నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రైల్వేలైన్ నిర్మాణంలో భూములను కోల్పోయిన మండలంలోని నర్సాపురం రైతులతో ఆయన మాట్లాడారు. రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 40 మందికి నేటికి పరిహారం అందలేదని చెప్పారు.నేటికి పనులు ప్రారంభించి ఏడాదవుతున్నా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదని చెప్పారు. ఎకరాకు పరిహారం ఎంత ఇవ్వనున్నారో ఇంతవరకు ప్రకటించలేదని విమర్శించారు. భూములు కోల్పోయిన రైతులు అందరూ కూడా సన్నకారు రైతులు, గిరిజన రైతులన్నారు.సాగు చేసుకోవడానికి భూమి లేక పరిహారం రాకపోవడంతో ఆయా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.వెంటనే రైతులందరికీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగేంతవరకు రైతుల తోడుగా ఉంటానన్నారు. అవసరమైతే వారితో పాటు ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్‌నాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్, రైతులు బాలు, వినోద్,రఘు, శివ, శ్రీను,మేశ్య, శివాజీ పాల్గొన్నారు.

బండి సంజయ్, చిరుమర్తి లింగయ్య మహిళలకు క్షమాపణ చెప్పాలి

చిట్యాల టౌన్:బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ఎవరినో మెప్పించటానికి మహిళలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్న వెంటనే ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపి అయి ఉండి ఎంతో బాధ్యతగా ఉండాల్సిన బండి సంజయ్ కుమార్ మహిళలు అంటే గౌరవం లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఒకరు గడ్డి తిన్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నియోజకవర్గ ప్రజానీకం తలదించుకునేలా మహిళలపై అసభ్య పదజాలంతో మాట్లాడి వారి ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లడటాన్ని నకిరేకల్ నియోజకవర్గ బిఎస్పి పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ ఇద్దరు ప్రజాప్రతినిధులు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి ఒంటి పూట బడులు



- జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిందే
- ఈ సారి వేసవి సెలవులు భారీగానే

నవతెలంగాణ -నల్లగొండ

తెలంగాణ పాఠశాల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒంటి పూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో చలి తగ్గుముఖం పట్టింది.పగలు ఎండ దంచి కొడుతుంది. అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయి. స్కూల్స్‌లోని విద్యార్థులు వేడికి మరింత ఇబ్బంది పడుతున్నారు. ఇక ఒంటి పూట బడులకు సంబంధించి కూడా తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కూడా క్లారిటీ ఇచ్చింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో మార్చి రెండో వారం నుంచి స్కూల్స్ సగం పూటే నడుస్తాయని తెలిపింది. నేటి నుంచి తెలంగాణలో ఒంటి పూట బడులు ప్రారంభం అవ్వనున్నాయి. ఒక్క పూట బడుల సమయంలో ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిందే...

ఒంటి పూట బడి సమయంలో ప్రయివేటు స్కూళ్లతో పాటు ప్రభుత్వ స్కూళ్లల్లో మెరుగైన మంచినీరు పిల్లలకు అందేలా చూడాలని విద్యాశాఖ సూచించింది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి 13 వరకు జరుగుతాయి. మిగిలిన తరగతులకు ఏప్రిల్ 12వ తేదీ నుంచి ప్రారంభించాలని తాజాగా విద్యాశాఖ నిర్ణయించింది. 1-5 తరగతుల వారికి నాలుగు సబ్జెక్టులే అయినందున వారికి ఏప్రిల్ 17తో ముగుస్తున్నాయి.ఇక 6 నుంచి 9వ తరగతుల వారికి ఏప్రిల్ 20 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఎగ్జామ్ రిజల్ట్స్ ఏప్రిల్ 21వ తేదీన వెల్లడించి రికార్డుల్లో పొందుపరచాలని విద్యాశాఖ తెలిపింది.

ఈ సారి వేసవి సెలవులు భారీగానే..

ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవుల షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెల్సిందే. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11వ తేదీ వరకు స్కూల్స్‌కు ఈ ఏడాది వేసవి సెలవులు ఉంటాయని విద్యాశాఖ ఇటీవల వెల్లడించింది. తిరిగి పాఠశాలలు జూన్ 12న పాఠశాలలు పున: ప్రారంభం అవ్వనున్నాయి. మొత్తం 48 రోజుల పాటు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి.

క్షేత్రస్థాయి పనుల నివేదికలు జిల్లా అధికారులకు పంపాలి

- వంద మంది కూలీలు హాజరయ్యాలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు జిల్లా స్థాయి అధికారులకు పంపించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 100 కూలీలు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ నుండి 100 శాతం హాజరు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క కూలీకి సంబంధించిన ఆధార్ అథెంటికేషన్ చేయాలని కోరారు. పే ఆర్డర్ రియలైజేషన్ 100 శాతం ఉండేలా చూడాలని ఆమె తెలిపారు. రిజెక్టెడ్ ట్రాన్సాక్షన్లకు కొత్త అకౌంట్లను క్రియేట్ చేయాలని ఆమె సూచించారు. ఆన్లైన్ అప్ లోడింగ్‌లో గాని, యాప్‌లో గాని సాంకేతిక సమస్యలు ఉన్నట్టయితే జిల్లాస్థాయి అధికారుల దృష్టికి వెంటనే తీసుకురా వాలని సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ టార్గెట్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడా ప్రాంగణాల కోసం ఆయా గ్రామపంచాయతీలలో స్థలాలను గుర్తించాలన్నారు. గ్రామపంచాయతీ వారిగా టాక్స్ కలెక్షన్ వివరాలను ఈనెల చివరిలోగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, డిఆర్డిఓ అదనపు పిడి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మాట్లాడుతూజిల్లా లో గ్రామాలలో కేటాయించిన ఆధార్ క్యాంప్ ల ద్వారా 10 సంవత్సరాలు పూర్తి అయిన ఆధార్ కార్డ్ దారుల డాక్యు మెంటేషన్,అప్ డేషన్ కార్డ్ దారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామాలలో ఆధార్ క్యాంప్ ల ద్వారా అప్ డే షన్,డాక్యుమెంటేషన్ కు గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీ,వివిధ శాఖల అధికారులు, సంక్షేమ పథకాలు లబ్దిదారులు డాక్యుమెంటేషన్ ఆధార్ అప్ డేషన్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు. యుఐడి నిర్దేశించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆధార్ అప్ డే షన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశం లో లీడ్ మేనేజర్ శ్రామిక్,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు,మహిళా,శిశు, దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి సుభద్ర,ఆధార్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాజ శేఖర్, పోస్టల్, ఆధార్ రీజియనల్ కేంద్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై శిక్షణ

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం వెల్మినేడు గ్రామ జెడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై మంగళవారం శిక్షణ నిర్వహించారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సైకాలజిస్ట్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ నకిరేకంటి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలను పంపిణీ చేయాలి

- జీంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు మేకల పెంపకం దారులకు పెండింగ్ లో ఉన్నటువంటి గొర్రెల పంపిణీ పథకాన్ని పంపిణీ చేయాలని జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నల్లగొండ దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగిన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గొర్రెల కాపరులను అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సిన గొర్రెల పంపిణీ పథకాన్ని ఆరు సంవత్సరాల అయినప్పటికీ మొదటి విడత లబ్ధిదారులకు కూడా పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అక్రమాలతో నిజమైన లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు .నగదు బదిలీ చేయడం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం వల్ల వారికి నచ్చిన చోట నచ్చిన గొర్రెల్ని కొనుక్కునే అవకాశం ఉందన్నారు. ఈ పథకంలో మధ్య దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శకంగా అమలు చేయడానికి విధివిధానాలు రూపొందించాలని అన్నారు. గొర్ల కాపరుల కుటుంబాల్లో నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి జీవాలకు వైద్య సేవలు అందించే అవకాశం కల్పించాలని కోరారు. బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారం అందించి సబ్సిడీ రుణాలు ద్వారా గొర్రెల ఫారాలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందే విధంగా నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. నేటికీ ఎంతోమంది వలసల ద్వారా వృత్తి నిర్వహణ చేస్తూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ప్రతి గ్రామానికి 10 ఎకరాల భూమిని కేటాయించి ఉపాధి హామీ ద్వారా సామూహిక గొర్రెల షెడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా కుంటి గొర్ల నాగరాజు, జిల్లా అధ్యక్షులుగా సాగర్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా అవిశెట్టి శంకరయ్య ,15 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.సంఘం జిల్లా అధ్యక్షులు కుంటి గొర్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిఎంపిఎస్ మాజీ జిల్లా కార్యదర్శి బండా శ్రీశైలం, వృత్తి సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ గంజి మురళీధర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దలు ,జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ,సాగర్ల మల్లేష్ ,నల్లవెల్లి స్వామి గంట వెంకన్న, రెండాల ఆనంద్ ,జాల ఆంజనేయులు ,పాక మల్లయ్య, మెట్టు నరసింహ ,కంపే నరేష్, చిరబోయిన శ్రీశైలం, నరసింహ ,మైల సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

రాబోయే 9నెలల్లో అన్ని పనులూ పూర్తి



- విలీన గ్రామాలభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కెవి.రమణ చారి

నవతెలంగాణ- నల్లగొండ

రాబోయే 9నెలల్లో అభివృద్ధి పనులు అన్ని పూర్తయ్యేలా జరుగుతున్నాయని, విలీన గ్రామాలభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కెవి.రమణ చారి తెలిపారు. వార్డ్ వాచ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 9వ వార్డులో గంధవారి గూడెం, లాలాయిగూడెం, లింగప్ప గూడెం, తదితర ప్రాంతాలలో పర్యటించి కాలనీలలో ఉన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వీధిలైట్లను త్వరగా ఏర్పాటు చేయాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. పట్టణాభివృద్ధికి ప్రజల సహకరించాలని, పన్నులు సకాలంలో చెల్లించాలని, నీరు వృథా కాకుండా నల్లాలను కట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. అమృత్ స్కీం 2.0 కింద 56 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, నీటి సరఫరా లో ఇబ్బందులు రాకుండా శాశ్వత పరిష్కార దిశగా రాబోయే రోజుల్లో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలో కలిసిన విలీన గ్రామాలు, గ్రామపంచాయతీలపై ప్రత్యేక చొరవ తీసుకొని రాబోయే ఆరు నెలల్లో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. అనంతరం నాలుగో వార్డులోని కేశవరాజు పల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసి కావలసిన ఏర్పాట్లను చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అనంతరం 16వ వార్డులోని డివియం బీడీ కళాశాల, చంద్రగిరి విలాస్ లలో ఈనెల 16 నుండి ఐదు రోజులపాటు ఏర్పాటు చేయనున్న కంటి వెలుగు శిబిరాలకు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట ఈఈ రాములు, డిఇలు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, మూర్తిజ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ఖదీర్ కోరారు.మంగళవారం ఈవిషయమై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో ప్రతిఏడాది 800 నుంచి 1000 మంది విద్యార్థులకు పైగా చదువు కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కొండమల్లేపల్లిలో ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో ఎంతో మది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు.అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఉపసర్పంచ్ ఏకుల సురేష్, సేవానాయక్, బి.కార్తీక్, వేణు, నాగేంద్రబాబు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి: ఆర్డీఓ



నవతెలంగాణ-దేవరకొండ

నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని దేవరకొండ ఆర్డీఓ గోపిరామ్ అన్నారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు విద్యుత్ శాఖ అధికారులు,దేవరకొండ తహసీల్దార్ వైద్య సిబ్బంది, పోలీసు అధికారులు,ఆర్టీసీ డీఎం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇంటర్ పరీక్షలు పూర్తయ్యేంతవరకు అందరూ ఆ శాఖల పరిధిలో బాధ్యతగా సహకరించాలన్నారు.ఈ సమావేశంలో దేవరకొండ తహసీల్దార్ రాజు, ఆర్టీసీ డీఎం రాజీవ్‌ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మించబడుతుందన్నారు.విద్య ద్వారానే ఈ దేశం పునర్నిర్మాణం జరుగుతుందని,సమాజం చైతన్యం అవుతుందన్నారు.ఒక వైపు అభివృద్ధి చెందిన దేశాలు ఉచిత విద్య ఉచిత వైద్యం వైపు అడుగులు వేస్తున్న తరుణంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయకుండా బడ్జెట్లలో నిధులు తక్కువగా కేటాయిస్తూ ఒకవైపు కార్పొరేట్ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు.ప్రయివేట్ యూనివర్సిటీలు కూడా నెలకొల్పుతూ పేద విద్యార్థులకు విద్యఅందని ద్రాక్షలా చేస్తున్నారన్నారు.ఉచిత విద్య వైద్యం అందించినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాటయ్య, ఉపాధ్యాయులు వీరనారాయణ ,రామ్‌సింగ్, వీరరాఘవులు, ప్రవాస భారతీయుడు దోసపాటి మహర్షి, డివిజన్ ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబురావు, నాయకులు దైద శ్రీకాంత్ ఎలక్ట్రిసిటీ ఏఈ ఒడిగఆమోస్, ఎన్నమల్ల శ్రీరాములు, గుడిపాటి శ్రీరాములు, కట్ల మధుసూదన్, చావడ మధుకుమార్, పేరపాక కృష్ణ, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమసంఘం నాయకులు డీవీ.రత్నం పాల్గొన్నారు.

దళితులపై దాడులను ఖండించాలి

నవతెలంగాణ- చిట్యాల టౌన్



దేశ వ్యాప్తంగా దళితుల పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను నిరసిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పట్టణ కేంద్రం నుండి వెళ్లే వాహనాలకు ఆయన జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత పేదలపై దాడికి దిగటమే కాకుండా వారి ఆహార అలవాట్ల పై అనేక ఆంక్షలు విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేయడం వల్లబడుగు బలహీన వర్గాల ఉపాధి అవకాశాలు దెబ్బ తిన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తె సంఘం జిల్లా నాయకులు మందుగుల యాదయ్య, బొడ్డు బాబు రావు, కోనేటి యాదయ్య, స్వామి, మహిళా సంఘం నాయకురాలు జిట్ట సరోజ,కందుల అనిత, బూరుగు క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీతోనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-గరిడేపల్లి

తెలుగుదేశం పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల పార్టీ కన్వీనర్ కీసరి నాగయ్య ముదిరాజ్ అన్నారు.మండలపరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పేద ప్రజలకు చెప్తూ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం చేసిన అభివృద్ధి కార్యక్రమాల మూలంగా ప్రతి ఒక్క పేదవాని గుండెల్లో టీడీపీ ఎప్పటికీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మర్రి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు గంగుల లింగయ్య, కుర్రవినోద్, తుమ్మకొమ్మ మంగయ్య, నాగమల్లు, గంగుల ఈరమ్మ పాల్గొన్నారు.



దాతృత్వాన్ని చాటిన సీఐ రాజశేఖర్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ పరిధిలోని 5వ వార్డ్ జంగాల కాలనీ నుండి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే పిల్లలకు రవాణా సౌకర్యం లేనందున వారి పరిస్థితిని చూసి వారికి ప్రతి రోజు పాఠశాలకు వెళ్ళటానికి ఆటోను ఏర్పాటు చేసి దాతృత్వాన్ని చాటిన సీఐ రాజశేఖర్ ఆటోను ఏర్పాటు చేశారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అతనికి ధన్యవాదాలు తెలిపారు.





విద్యార్థినులు చదువులో రాణించాలి

నవతెలంగాణ-చివ్వెంల

విద్యార్థినులు చదువులో మంచిగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు నూతన స్కూల్ దుస్తులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీబీపై అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని అప్పన్నపేట గ్రామంలో టీబీవ్యాధి గురించి మంగళవారం ఏఎన్ఎం విజయలలిత ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా టీబీ వ్యాధి లక్షణాల గురించి వివరించి లక్షణాలు గల వారు వ్యాధి నిర్దారణకు ఆస్పత్రిని సందర్శించాలని తెలిపారు. కరోనా బారిన పడి కోలుకున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి, ఎంపీటీసీ కడప ఇస్సాకు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఫీల్డ్‌అసిస్టెంట్ సతీష్, శకుంతల, అంగన్వాడీ టీచర్ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని అప్పన్నపేట గ్రామంలో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధులు రూ.8 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణపనులకు సర్పంచ్ యడవెల్లి చంద్రారెడ్డి, ఎంపీటీసీ కడప ఇస్సాక్ మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నట్టు, గ్రామంలోని ప్రజలందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని వీరబాబు, నాగలక్ష్మి, నాగరాజు, రజిత, వినోద్, సౌజన్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, మదార్, నరేష్, శ్రీనివాస్, చిలకారెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్, డప్పు కళాకారుడు అమరారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువ నీళ్ళు చివరి గ్రామాల వరకు అందించాలి

నవతెలంగాణ-నూతనకల్


మండలపరిధిలోని చివరి గ్రామాల వరకు ఎస్సారెస్పీ నీరందించి ఎండిపోతున్న పొలాలను ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు పశుల అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలపరిధిలోని ఎర్రపహాడ్ ఎస్సారెస్పీ కాలువలోకి దిగి రైతుల తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసంగి సీజన్‌లో కాలువ నీళ్లను నమ్ముకుని పంటలు వేసిన రైతులు నిరాశ చెందుతున్నారన్నారు.పొట్ట దశలో ఉన్న వరిపంట నీళ్ల అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.వారబందీ విధానంలో రైతులకు నష్టం జరుగుతున్నదన్నారు.ఈవిధానం పేరు చెప్పి మూడువారాలుగా మా చిట్టచివరి గ్రామాలకు నీరందించడం లేదన్నారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో నీరు వదిలి చెరువులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు బోయిని నాగయ్య, ఇరుగు వీరస్వామి,చిర్ర ఉమేష్, మొండికత్తి సైదులు,చల్ల శ్రీను, చిర్ర వెంకన్న, చిర్ర ఉప్పలయ్య, కోడి అవిలయ్య, లింగాల నారాయణ, చిర్ర మహేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వం నిర్వహించిన టీఎస్‌పీఎస్‌సీ పేపర్స్ లీకేజీ అయ్యిందని వస్తున్న వార్తల నేపథ్యంలో నిరుద్యోగుల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పేపర్స్ లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వేల రూపాయలు పెట్టి సంవత్సరాల కొద్దీ ప్రిపేర్ అయ్యి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం దుర్మార్గం అన్నారు. గతంలో జేఎల్ఎం పరీక్షలో అక్రమాలు జరిగాయని నోటిఫికేషన్ నే రద్దు చేయడం ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం లీకేజీలు అక్రమాల పేరుతో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కాపుగల్లు జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల 95-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్ మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, విద్యుత్ శాఖ ఏఈ జిల్లా శంకర్ మాట్లాడుతూ మొదటి సారి పబ్లిక్ పరీక్షలకు హాజరౌతున్న పదవ తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలను ఎదుర్కో వాలన్నారు. దేశ భవిష్యత్ తరగతిగదిలోనే రూపు దిద్దుకుంటుందన్నారు. అన్నారు, కష్టపడి చదివితే మెరుగైన ఫలితాలు సాధిం చవచ్చుని కోరారు.ఒత్తిడి జయించేందుకు యోగా ఉపయో గకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిల్లా సుధాకర్, శ్రీనాథాచారి,దేవరశెట్టి నాగేశ్వరరావు, లక్ష్మణరావు,శివయ్య, కొరివినర్సింహారావు,శంభయ్య, స్కూల్స్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

భానుపురి భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆవిర్భావం

- ఏకమైన 13 కార్మిక సంఘాలు
- గౌరవ అధ్యక్షునిగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్
- అధ్యక్ష కార్యదర్శులుగా కుర్ర నర్సయ్యయాదవ్, బొమ్మగాని వెంకన్నగౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట



భవన నిర్మాణ కార్మికులందరూ ఏకమై ఒకే సంఘంగా ఏర్పడడం శుభపరిణామమని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్ అన్నారు.మంగళవారం స్థానిక ఎస్ఆర్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన 13 కార్మిక సంఘాలు ఏకమై భానుపురి భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు.క్రమశిక్షణతో ఉండి భవన యజమానుల మనస్సును చూరగొనాలని కోరారు.గతంలో ఏ నాయకుడు కూడా కార్మికులను, కార్మిక సంఘాలను పట్టించుకోలేదన్నారు.2014లో గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక అన్ని వర్గాలతో పాటు, కార్మికలోకం కూడా ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. సూర్యాపేట అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.నిర్మాణరంగంలో దూసుకుపోతూ కార్మికలోకానికి ఉపాధిఅవకాశాలు పెరిగాయన్నారు. త్వరలోనే మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి కార్మికుల సమస్యలను వారి ముందు ఉంచుదామని పేర్కొన్నారు.ఏకమైన సంఘాలలో సుతారి మేస్త్రీ సంఘం, ప్రైవేట్ ఎలక్ట్రీషన్ సంఘం, ప్లంబర్ సంఘం, మార్బుల్ అండ్ టైల్స్ సంఘం, మట్టిపనుల వారి సంఘం రాడ్ బైండింగ్ వారి సంఘం, కార్పెంటర్స్ సంఘం, పీఓపీ సంఘం,పెయింటర్స్ సంఘం, సెంట్రింగ్ వర్కర్స్ , హౌస్ వెల్డింగ్ ఇంజనీరింగ్ వర్క్స్ సంఘాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో పెయింటర్స్ సంఘం అధ్యక్షుడు పేరాల వెంకన్న, ఎలక్ట్రీషన్ సంఘం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి బొమ్మగానివెంకన్న, ఇరుగు సంజీవ, ప్లంబర్ సంఘం అధ్యక్షుడు చినగాని గోవర్దన్,మార్బుల్ అండ్ గ్రానైట్ అధ్యక్షుడు దుబ్బప్రేమ్, టైల్స్ సంఘం అధ్యక్షుడు బొట్టు శ్రీను, మట్టి పని వారి సంఘం అధ్యక్షుడు కొంచెం వెంకటేష్, రాడ్ బైండింగ్ సంఘం అధ్యక్షుడు దాసరి నగేష్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు నిమ్మల వెంకన్న, రఫీ, పీఓపీ యూనియన్ అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

భాధ్యతాయుతంగా అంగన్వాడీల నిర్వహణ కొనసాగాలి

- అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



అంగన్వాడీకేంద్రాల నిర్వహణలో భాధ్యతాయుతంగా వ్యవహరించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్లకు అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ సూచించారు.మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడీ సూపర్‌వైజర్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కొన్ని కేంద్రాలలో నిర్వహణ లోపించిందని, సరైన పర్యవేక్షణ లేదన్న ఆరోపణలు వస్తున్నాయన్న ఫిర్యాదులు వచ్చాయన్నారు. పిల్లలకు,గర్భిణులకు,బాలింతలకు మెనూ మెనూ అందడం లేదని విమర్శలు వచ్చినట్లు తెలిపారు.సూపర్‌వైజర్ల పర్యవేక్షణ సక్రమంగా లేదన్నారు.కేంద్రాలలో ఫుడ్ పంపిణీపై పూర్తి స్థాయిలో సమాచారం సేకరించి అందరికి పోషకాలు లభించేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, సీడీపీఓ శ్రీవాణి,శ్రీజ, రూప, కిరణ్మయి విజయలక్ష్మి, విజయచంద్రిక, అరుణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

క్షయనిర్మూలనపై అవగాహనను ఉద్యమంగా మార్చాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజల్లో క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు.మంగళవారం టీబీ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధి నిర్ధారణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు.వ్యాధిని పూర్తిగా నివారించేందుకు అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు.రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళల్లో చెమటలు పట్టడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు.వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా వీరికి మందులు పంపిణీ చేయడంతో పాటు పోషకాహారం కోసం నెలకు రూ.500 ఆర్థికసాయం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సన, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గజకంటి ప్రభాకర్, నూర్జహాన్‌భేగం, అరుణ,హైమావతి,రమేశ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు

నవతెలంగాణ-కోదాడరూరల్



సంక్షేమంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సాలార్జంగ్‌పేట 9వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,మురికి కాలువ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.పట్టణంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడ్తామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి,షాదీముబారక్, ఆసరా పెన్షన్లు, అమ్మఒడి, కేసీఆర్ కిట్, దళిత బంధు, వంటి మరెన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ షేక్‌మదార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మమధుసూదన్, కౌన్సిలర్లు బెజవాడ శ్రవణ్, ఖాజా, సాధిక్, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌గౌడ్, బత్తుల ఉపేందర్, సాలయ్య, వీర వెంకటి, ముస్తఫాజీ, డీఈ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వీయఅనుభవం కోసమే స్వపరిపాలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యార్థులకు స్వీయ అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి డైరెక్టర్ సుంకర క్రాంతికుమార్ అన్నారు.మంగళవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ స్వ పరిపాలన దినోత్సవం లో సీఎంగా జి .జస్వంత్ శాఖ మంత్రిగా ఎస్.సింధు, విద్యాశాఖ మంత్రిగా జి.హైందవి, విద్యుత్ శాఖ మంత్రిగా సీహెచ్.రామ్‌చరణ్,ఎంపీగా పి.వంశీ, ఎమ్మెల్యేలుగా వి.సుమంత్, కె.సిరిమోక్షజ్ఞ, ఎమ్మెల్సీగా సాయి, జెడ్పీ చైర్మెన్‌గా లిఖిత, కలెక్టర్‌గా బెనజీర్, జాయింట్ కలెక్టర్‌గా పూజిత,ఆర్డీవోగా షబానా,మున్సిపల్‌చైర్మెన్‌గా సంజయ్, జెడ్పీటీసీగా పవన్ వ్యవహరించారు.అనంతరం స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మావతిపై తీన్మార్ మల్లన్న అసత్య ఆరోపణలకు నిరసనగా పట్టణంలోని ఇందిరా సెంటర్లో మంగళవారం యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ ఆధ్వర్యంలో అన్ని మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కుక్కడపు మహేష్ మాట్లాడుతూ దేశ భక్తితో సైన్యంలో చేరి యుద్ధ విమానపైలట్‌గా పనిచేసి ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా పనిచేసి మచ్చ లేని నాయకునిగా నిరూపించుకున్న గొప్పవ్యక్తి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు వర్కింగ్ అధ్యక్షుడు కందులవినయ్, కార్యదర్శి పులి బాలకృష్ణ,పట్టణ అధ్యక్షులు రాము ,యూత్ కాంగ్రెస్ గరిడేపల్లి అధ్యక్షుడు బచ్చలకూరి కృష్ణ,నర్సింగ్ ఉపేందర్, శివనాయక్, కార్తీక్, నవీన్, కందుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో కారల్‌మార్క్స్ వర్ధంతి

నవతెలంగాణ-మునగాల

చరిత్ర గమనాన్ని మార్చివేసే సిద్ధాంతాన్ని రూపొందించిన మహాసిద్ధాంతకర్త కారల్ మార్క్స్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం మునగాల అమరవీరుల స్మారక భవన్‌లో కారల్ మార్క్స్ 131 వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.చారిత్రక భౌతికవాదంతో గత చరిత్రనే కాదు భవిష్యత్ కూడా ఎలా నడుస్తుందో వివరించి చెప్పిన మహోన్నతుడని కొనియాడారు.ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉధృతమై పోరాటాలను చేసి పని గంటల తగ్గింపుకోసం, కార్మిక హక్కుల కోసం ప్రభుత్వాలపై తిరుగు బాటు చేసి హక్కులు సాధిస్తారని కారల్‌మార్క్స్ అన్నారని గుర్తు చేశారు.అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, మండల కార్యదర్శి చందాచంద్రయ్య, బచ్చల కూర స్వరాజ్యం, ఎస్‌కె సైదా, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బట్టు నాగయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, మామిడి గోపయ్య, సొంపంగి జానయ్య, గోపిరెడ్డి మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కల్వకుంట్ల కుటుంబం



నవతెలంగాణ-చివ్వెంల

బంగారు తెలంగాణ అని చెబుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.సూర్యాపేట మండలం, సోలిపేట గ్రామం నుండి రమేష్ రెడ్డి ప్రారంభించిన పాదయాత్రలో భాగంగా 26వ రోజు మండలంలోని ఖాశీంపేట నుండి రాంకోటి తండా వరకు చేరుకున్నది.రాహుల్‌గాంధీ బీజేపీ కుట్రలను వ్యతిరేకించి భారతదేశాన్ని సమైక్యం చేయడానికి..కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు.రాహుల్‌గాంధీ పాదయాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర ప్రారంభించి ఇప్పటివరకు 325 కిలోమీటర్లు పూర్తి చేశారు.పాదయాత్రలో భాగంగా గడప గడపకు తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటున్నారు... పాదయాత్ర లో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అని చెబుతున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి పైన 1,25,000 రూపాయలు అప్పుల భారం మోపారన్నారు.బంగారు తెలంగాణ పేరుతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం, మంత్రి జగదీశ్‌రెడ్డి కుటుంబాలు బంగారు కుటుంబమయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బాలునాయక్, శివనాయక్, కృష్ణ నాయక్, స్వామినాయుడు, నామా ప్రవీణ్, దేవేందర్, నర్సిరెడ్డి, కొండ ఎంకన్న పాల్గొనారు.



కోఖ్యానాయక్ తండాలో ఆరోగ్య మేళా

తిరుమలగిరి : మండలంలోని కోఖ్యానాయక్‌తండాలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత,వైస్ఎంపీపీ బొడ్డు సుజాత సైదులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లె వందన,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చు నాయక్,సర్పంచ్ గుగులోతు తారమ్మ,క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజరు రామచంద్ర, లలిత, పంచాయతీ సెక్రెటరీ నాగలక్ష్మి,సరిత, రజిత,ఏళ్ళేష్ ప్రేమ్‌కుమార్, అంగన్వాడీటీచర్లు,ఆశా కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

'ఉషశ్రీ'లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలకేంద్రంలోని ఉషశ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు.అలాగే పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందన్నారు. అధ్యాపకులు వి.లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరి మండలం లో కళాశాల స్థాపించిన నాటి నుండి నేటివరకు అత్యుత్తమ ఫలితాలతో ఉషశ్రీ కళాశాల కళాశాల ముందుకు సాగుతుందన్నారు.అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలను జిల్లా స్థాయిలో నిలబెట్టాలని కోరారు.అధ్యాపకులు పాలబిందెల శేఖర్, వెంకన్న మాట్లాడుతూ సమాజంలో మంచి హోదా, గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమని చదివే జీవితానికి మంచి విలువ అని అన్నారు.అనంతరం ఇంటర్ మొదటి,ద్వితీయ విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్, రమేష్, సతీష్, తిలక్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మ దేవాలయాన్ని సందర్శించిన గొంగిడి సునీత దంపతులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మంగళవారం రాజస్థాన్ రాష్ట్రం పుష్కర్ టౌన్‌లో బ్రహ్మ దేవాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమహావిష్ణువు గజేంద్రునికి మోక్షం కల్పించిన పుష్కర ఘాట్ ని అజ్మీర్ వద్ద, బ్రహ్మదేవుడు రెండో భార్య గాయత్రి సమేతంగా యజ్ఞం నిర్వహించిన స్థలాన్ని సందర్శించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

ఉప్పలయ్యకు పరామర్శ

నవతెలంగాణ- ఆలేరు

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ శంకర్ తండ్రి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పలయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దూడం మధు తదితరులు పాల్గొన్నారు.



నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- పరీక్షలు రాయనున్న 13,309 మంది విద్యార్థులు
- టోల్ ఫ్రీ నెంబర్ 14416
- అమల్లో నిమిషం నిబంధన

నవతెలంగాణ - భువనగిరి

నేటి15 నుండి ఏప్రిల్4 వరకు ఇంటర్ పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షా సమయం ఉదయం 9 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతించబడరు.

13,309 విద్యార్థుల హాజరు.

మొదటి సంవత్సరం విద్యార్థులు 6206, రెండవ సంవత్సరం విద్యార్థులు 7103 మంది కలిపి మొత్తం 13,309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో భువనగిరి డివిజన్లో భువనగిరి 9, ఆలేరు 2, యాదగిరిగుట్ట 1, మోత్కూరు 2, రాజపేట 1, బొమ్మలరామారం 2, చౌటుప్పల్ డివిజన్లో రామన్నపేట 2, వలిగొండ 2, చౌటుప్పల్ 5, పోచంపల్లి 2, నారాయణపూర్ 3 మండలాలలో మొత్తం 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల కట్టుదిట్టమైన నిర్వహణకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఒక జిల్లా ఎడ్యుకేషన్ కమిటీ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్ టీములు పరిశీలిస్తాయి, ముగ్గురు కస్టోడియన్స్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తారు, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుంది.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించానున్నారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థుల కోసం ౦ా (ష్ట



య౦౦ త్రా౦గ౦

ప్రత్యేకంగా టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416ను ఏర్పాటు చేసింది. పరీక్షల సమయంలో ఆందోళనకు గురయ్యే విద్యార్థులు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే మానసిక నిపుణులు, వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. రాష్ట్ర స్థాయిలో,040-24601010 జిల్లాలో పరీక్షల నిర్వహణకు 9121147135, 08685-293312 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఆయా నెంబర్‌లలో సందేహాల నివృత్తి కోసం సంప్రదించవచ్చు. పరీక్షల సమయంలో విద్యార్థులకు వివిధ రకాల సేవలు అందించేందుకు టీఎస్‌బీఐఈఎం సర్వీసెస్ మొబైల్ యాప్ వినియోగించుకోవచ్చు ., పరీక్షా కేంద్రం వివరాలు ఆ యాప్‌లో ఉంటాయి.

గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.

ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందుగానే హాల్ టిక్కెట్ తో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులను సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి వసతి, టాయిలెట్స్ సౌకర్యం కల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులతో మెడికల్ పాయింట్ , పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని, జీరాక్సు సెంటర్స్ మూసివేస్తారు. ప్రతిరోజూ పరీక్ష అనంతరం జవాబు పత్రాల పార్సెల్ రిసీవింగ్ సెంటర్ చేరేలా పోస్టల్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుంది. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలు వ్రాస్తున్న 29 ప్రయివేటు కళాశాలల యాజమాన్యం విద్యార్థుల ఫీజుతో నిమిత్తం లేకుండా హాల్ టికెట్స్ జారీ చేయాలని, ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్ తీసుకొనిరావడానికి అనుమతిచ్చారు.



జీపీకార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిగా ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ కోరారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా పంచాయతీ కార్మికుల జీతాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ అనేది ఉండదని, కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఎమ్మెల్యేలకు ,మంత్రులకు, ముఖ్యమంత్రి జీతాలు పెంచుకున్నదన్నారు. కార్మికులకు వేతనాలు చెల్లించకుండా తక్కువ వేతనాలు చెల్లిస్తూ, వైటీ చాకిరి చేయించుకుంటున్నదని 51 జీవో తీసుకొచ్చి ఒకే కార్మికుడు అన్ని పనులు చేసేలా చేసిందన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ బీమా సౌకర్యం కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం 21 చెల్లించాలని అధికారుల వేధింపులు రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి , గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి పాండు, ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, నాయకులు యాదగిరి, బాబు రమేష్ , శ్రీశైలం పరమేశు, సలీం, శంకర్, ఎల్లేష్ పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలోని గ్రామాలభివృద్ధే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని కాట్రేవు, ఆరేగూడెం, రెడ్డిబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, దామెర గ్రామాల్లో కోటి 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి దేశవ్యాప్తంగా పలు పార్టీల నుండి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. దేశ ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. తాను నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు మునగాల ప్రభాకర్‌రెడ్డి, మచ్చ రామకృష్ణ, బాతరాజు సత్యం, ముద్దం సుమిత్రసత్యంగౌడ్, నారెడ్డి ఆండాలు, ఎంపీటీసీ బోయ ఇందిర, ఉపసర్పంచ్‌లు జాల మల్లేశ్‌యాదవ్, బోయ యాదయ్య, నందగిరి మల్లేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, కాకి సుందర్, సుర్వి మల్లేశ్‌గౌడ్, వీరమల్ల వెంకటేశ్, చిన్నం బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్, దొడ్ల శెట్టయ్య, నిమ్మల శేఖర్‌గౌడ్, నందగిరి శ్యామ్, భీమనగోని బాలరాజు, బత్తుల జంగయ్యగౌడ్, అంతటి రమేశ్, గుండెబోయిన ఇస్తారి, భీమగోని మల్లేశ్ పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కార్యకర్తలను పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గెస్ట్ హౌస్ లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 16నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ఎండగడతామని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేల్లపల్లీ రవి కుమార్, బీస్కుంట్ల సత్యనారాయణ , బర్రె జహంగీర్,ఈరపక నరసింహ, సలవద్దిన్, కైరంకొండ వెంకటేష్, ఎం డి మాజార్, శ్రీను, ఆధినరయన, రాషధ్, తాహెర్, కృష్ణయాదవ్, బాలరాజు నరసింహాలు పాల్గొన్నారు .

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రుణ సౌకర్యం ఎక్కువ అందించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి బ్యాంకర్లను కోరారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో గత డిసెంబరు చివరి వరకు త్రైమాసిక రుణ ప్రగతిపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్యాంకులు వ్యవసాయ రంగానికి ప్రోత్సాహకరంగా అధిక సంఖ్యలో రుణాలు అందించాలని, అనుబంధంగా వున్న కూరగాయలు, కోళ్ల పరిశ్రమలు, గేదెలు తదితర రంగాలలో ఎక్కువ సాగు అవుతున్నందున వారికి చేయూతనందించేందుకు అధిక రుణాల సౌకర్యం కల్పించాలని కోరారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఋణాల ప్రగతిని ఇంకా ఎక్కువ సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, ప్రాముఖ్యత రంగాలలో లబ్దిదారులకు సకాలంలో రుణ సౌకర్యం కల్పించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ఈనెలాఖరు లోగా రుణాల మంజూరు పూర్తి చేసుకొని లక్ష్యాలను సాధించాలని తెలిపారు. గత డిసెంబర్ వరకు త్రైమాసిక ప్రగతి పట్ల ఆమె బ్యాంకుల వారిగా సమీక్షిస్తూ, 1856 కోట్లు వ్యవసాయ రుణాలుగా అందజేసినట్టు తెలిపారు. ఇందులో పంట రుణాలుగా 919 కోట్లు, దీర్ఘకాలిక రుణాలుగా 937 కోట్లు అందించినట్టు తెలిపారు. సూక్ష్మ రుణాల కింద సూక్ష్మ చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు 269 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు., ప్రాధాన్యతా రంగాలకు 78 కోట్లు అందించినట్లు తెలిపారు. విద్యా రుణాలు 76 కోట్లు, గృహ నిర్మాణ రుణాలు 40 కోట్లు, అప్రాధాన్యతా రంగంలో విద్యా రుణాలు 66 కోట్లు, అలాగే గృహ నిర్మాణంలో 110 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలు 12,747 సంఘాలకు గాను 7511 సంఘాలకు 586 కోట్లకు గాను 433 కోట్లు అందించి 74 శాతాన్ని సాధించినట్లు తెలిపారు. అర్హత ఉన్న సంఘాలకు రుణాలు వెంటనే అందించాలని, రెన్యువల్లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలో ఒక శాతం మాత్రమే ఎన్‌పీఏ (మొండి బకాయిలు) కలిగి రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో వుందన్నారు. సకాలంలో రుణాలు తిరిగి చెల్లిస్తున్న మహిళా సంఘాలను ఈ సందర్భంగా అభినందిస్తున్నా మన్నారు. మెప్మా కింద బ్యాంక్ లింకేజ్ రుణాలకు సంబంధించి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో 2688 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి 20 వేలు చొప్పున 5 కోట్ల 37 లక్షలు అందించి 63.34 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు.నాబార్డు ద్వారా ఎఫ్‌పీఓలకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి, అడ్డగూడూరు మండలం సింగారం గ్రామాలలో బ్రాంచీలు ప్రారంభించాలని బ్యాంకు కంట్రోలర్స్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి శ్రీరామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ప్రతినిధి విభవ్ వ్యాస్, నాబార్డు డిడిఎం వినయకుమార్, కెవిఐసి ప్రతినిధి సంజీవరావు, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక అధికారి కృష్ణ, మెప్మా పిడి రమేశ్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ,ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభ సందర్భంగా ఆహ్వాన సంఘం సమావేశం మామిడాల బిక్షపతి ఉపాధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి పూనుకుంటుందని విమర్శించారు.ఏప్రిల్ 25,26,27 ఆలేరు పట్టణంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రథమ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు మహాసభల విజయవంతం కోసం ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది

ఆహ్వాన సంఘం అధ్యక్షునిగా పూల నాగయ్య ఎన్నిక

కమిటీకి అధ్యక్షులుగా పూల నాగయ్య,కే రణధీర్, ఉపాధ్యక్షులుగా జడ సత్యనారాయణ, ఎదలపల్లి సత్యం, అచ్యుత రామారావు, కే అడివయ్య, ఇక్కిరి సహదేవ్, సహాయ కార్యదర్శిగా గౌని ఐలయ్య బి భాస్కర్, ప్రతాపరెడ్డి, మామిడాల సోమయ్య, కోశాధికారిగా మామిడాల బిక్షపతి ఏనుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగరాజ్ ,ధారాభాస్కర్ పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మాలోతు సుగుణ, కొంగర యాదమ్మ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మాలోతు మోతిలాల్, మార్పోడు సిద్దేశ్వర్, ఏం బాల మల్లేష్ఎలగందుల సిద్దులు, పంజాల మురళి, భూష శ్రీశైలం, టంగుటూరు సర్పంచ్ సమరసింహారెడ్డి, మార్జోడు నరసింహులు,కళ్లెపు శంకర్, మధుసూదన్ రెడ్డి, నీల అర్జున్ , ఇక్కిరి సిద్దులు,బాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చండి సారూ...?

నవతెలంగాణ -బొమ్మలరామారం

బొమ్మలరామారం నుంచి చీకటిమామిడి వెళ్లే దారిలో ఖాజీపేట సమీపంలో పెద్ద గుంత ఏర్పడింది. ఇతర గ్రామాల నుండి ఉద్యోగ నిమిత్తం పట్నం వెళ్లే ప్రధాన రహదారి,అంతేకాకుండా మండల కేంద్రానికి ప్రతిరోజు వెళ్లే అధికారులు గుంతను తప్పించుకొని పోవడం తప్ప,మరమ్మతులు చేసిన దాఖలు లేవు. ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై తిరుగుతుంటాయి. గుంత వద్ద ద్విచక్ర వాహనాలు పల్టీ కొడుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.చీకటిమామిడి చౌరస్తా వద్ద భారీ గుంత ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారు. రాకపోకలు సవ్యంగా సాగేలా చూడాల్సిన అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. తక్షణమే గుంతలను పూడ్చి రోడ్డు ప్రమాదాలు నివారించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.





అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి



మండలంలోని జూలూరు పీఏసీఎస్‌లో జరిగిన అవినీతిపై అధికారుల నిర్లక్ష్యం వీడి, అవినీతికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రికవరీ చేసిన డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం జూలూరు గ్రామ పీఏసీఎస్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగల్ విండోలో అవినీతి జరిగిందని 2022లో అధికారులు చాలా వివరంగా ఆడిట్ రిపోర్టులో పొందుపరిచారన్నారు. కానీ ఇప్పటివరకు దాని విషయంలో అధికారులు ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు.అవినీతికి పాల్పడిన డబ్బును వెంటనే రికవరీ చేయాలని అధికారులు తగిన విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై పది రోజులలో చట్టరీత్యా చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి ,సింగల్ విండో మాజీ డైరక్టర్ బాణాల ఎల్లారెడ్డి, డైరెక్టర్లు అందెల జ్యోతి బొబ్బల బాలకృష్ణారెడ్డి గట్టు రామ్ రెడ్డి, ఉడుతల జంగయ్య ,యాదిరెడ్డి, నాయకులు పగిళ్ల లింగారెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, నెల కంటి జంగయ్య, కల్యారి బిక్షపతి, వారాల మల్లారెడ్డి, వీరారెడ్డి ,పగిళ్ల లావణ్య, పత్తి బిక్షపతి, దాసరి రాజు ,నవీన్ బుగ్గ ,లక్ష్మయ్య ,జంగారెడ్డి, శ్రీనివాస్ ,రెడ్డి,కందడి రాంరెడ్డి కాసుల పన్నీరు అంజయ్య నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మెరుగైన ఆరోగ్యానికి కోసం పౌష్టికాహారం తీసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం స్థానిక పోచమ్మ గుడి ఆవరణలో ప్రతిమ హాస్పిటల్ ,కాచిగూడ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాలని వినియోగించుకోవాలని కోరారు. ప్రతిమ హాస్పిటల్ ఆరోగ్యానికి సంబంధించిన అన్ని టెస్టులు ఉచితంగా చేసి రిపోర్ట్ ఇవ్వడం సంతోషకరమని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మోహన్ రెడ్డి , శివాని,ఆర్ఎంపీ వైద్యులు మంగళంపల్లి నాగరాజు, పత్తి వెంకటేష్, షకీలాం శ్రీనివాసు, బండా శ్రీనివాసు పాల్గొన్నారు.

పంట నీటమునిగిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తుర్కపల్లి



నీటమునిగి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతురాజు జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని వాసాల మర్రి గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చెరువు కింద నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాసాలమర్రి గ్రామంలో జీవనోపాధి కోసం18 మంది రైతులు 20 ఎకరాల పొలం 420, 421, 424, 427, 428,429, 430, 450, 451,452. ఈ సర్వే నెంబర్లలో రైతులకు ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల వరి చేను సాగు చేసుకున్నారన్నారు. కొండపోచమ్మ కాలువ ద్వారా చెరువులోనికి నీటిని విడుదల చేయడం వల్ల ఇప్పటికే 10 ఎకరాలు నీట మునిగిందన్నారు.మరో రెండు రోజుల్లో పూర్తిగా ఇరవై ఎకరాలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారులను పంపి సర్వే చేయించి ఎకరానికి రూ.60 వేల చొప్పున నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కొక్కొండ లింగయ్య, తూటి వెంకటేశం, లక్ష్మి, రైతులు పలుగుల భాస్కర్, పలుగుల దుర్వాసులు, హాజీపురం రాములు, హాజీపురం కిష్టయ్య ,చినరాజు సత్తయ్య, చిన్ రాజు, చంద్రయ్య, లక్కాకుల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సన్నద్ధం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



ఈ నెల 15 నుండి 29 వరకు నిర్వహించే ఇంటర్ ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెంటర్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఓ పృథ్వీరాజ్ చీఫ్ సూపర్డెంట్ కే కరుణాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 గంటల లోపే విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు.పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు.విద్యార్థులు పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు సంస్కృతం పరీక్ష జరుగుతుందన్నారు.కళాశాలలో పరీక్షలు నిర్వాహనకు అన్ని ఏర్పాటు చేశామన్నారు విద్యార్థులు అవసరాలకు అనుగుణంగా తాగునీరు,లైట్లు,టాయిలెట్స్ తగిన సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని కూడా నియమించామని తెలిపారు.

న్యాయవ్యవస్థ పరిరక్షణ కోసమే ఐలూ

- జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట



ఆవిర్భవించిన 42 సంవత్సరాల నుండి న్యాయవ్యవస్థ పరిరక్షణ కోసం న్యాయవాదుల రక్షణ కోసం అనేక ఉద్యమాలను ఆలిండియా లాయర్స్ యూనియన్ నిర్వహించి విజయాలు సాధించిందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఐలూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 13 న ఆవిర్భవించి 42ఏండ్లు గడుస్తున్నాయని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, కొత్తగా న్యాయవాద వృత్తి లోకి వచ్చిన న్యాయవాదులకు పదివేలు స్టైఫండ్ ఇవ్వాలని, న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వివిధ కోర్టు ల లో ఖాళీగా ఉన్న పోస్ట్ లను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఐలూను స్థాపించిన వ్యవస్థాపకులు జెస్టిస్ విఆర్ కృష్ణయ్యర్, హెచ్ ఆర్ ఖన్నా, ఎసి గుప్తా, పిఎస్ పాతి పోస్టర్ ను రామన్నపేట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల హనుమంతు గౌడ్, సీనియర్ న్యాయవాది అక్కనపల్లి వాసుదేవరావు, దుశర్ల నరేందర్ రావు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, రవీందర్, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనంతారం గ్రామంలోని అరబిందో మాత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా పాత్రలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈఓగా పూర్ణ చందు, ఎంఈఓగా వర్షిత వ్యవహరించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కరస్పాండెంట్ షేక్ ఎస్తాన్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగయ్య, స్వప్న, షేక్‌జాన్‌బీ, నర్సింహ, స్వరూప, సైదమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని పౌర సేవాపత్రాన్ని పక్కకు పడేసిన వారిపై, దాని బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సమాచారం హక్కు పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడు మామిడి పరంధాములు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ పాలన విధానంలో ఎలాంటి తప్పులు జరుగకుండా ప్రజలకు ప్రతి సమాచారాన్ని చేర వేసేందుకు రూపొందించిన చట్టం కొందరు అధికారుల నిర్లక్ష్య ధోరణితో నీరుగారి పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు.ఇకనైనా సంబంధిత అధికారులు పౌర సేవా పత్రాన్ని ప్రజలకు కనిపించే విధంగా సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కొణతం శ్రీనివాస్‌రెడ్డి లైసెన్స్ రద్దు చేయాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో నాణ్యత లేని కుళ్ళిపోయిన పండ్లను పంపిణీ చేసి, అసభ్యంగా మాట్లాడుతున్న కాంట్రాక్టర్ , అధికార పార్టీ నాయకుడు కొణతం శ్రీని



వాస్‌రెడ్డి లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ కాంట్రా క్టర్‌ను నాణ్యమైన పండ్లు పంపిణీ చేయమని అడిగితే మేము అధికార పార్టీ నాయకుడిని మమ్మల్ని మీరు ఏమి చేయలేరు.. మీకు దమ్ముంటే మంత్రి, దగ్గర, కలెక్టర్ దగ్గర ధర్నా చేసుకోవాలని దురుసుగా మాట్లాడడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జలగం సుమంత్, డివిజన్ నాయకులు చిత్తలూరి గోపి, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్పొరేట్ రంగాలకు తొత్తుగా వ్యవహరిస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు విమర్శించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో జరిగిన ఆ సంఘం నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చామల అశోక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారాం, జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, కోశాధికారి గాలికృష్ణ, ఎండిపాషా, క్యాటరింగ్ వర్కర్స్ నాయకులు కోటి, రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

పోషకాహార కిట్స్ పంపిణీ

కోదాడరూరల్ :ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనంతగిరి మండలం ఖానాపురం, చనుపల్లి గ్రామలలో క్షయ వ్యాధితో బాధపడుతున్న మహిళలకు పోషకహార కిట్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఖానాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... క్షయ వ్యాధి ఎలా వస్తుంది, వచ్చిన తర్వాత వ్యాధిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.వ్యాధి వచ్చిన వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా6 నెలల పాటు మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనంతరం సర్పంచులు సొంత ఖర్చులతో సమకూర్చిన పోషకాహార కిట్స్ ను ఖానాపురం గ్రామ సర్పంచ్ జొన్నగడ్డ శ్రీనివాసరావు, చనుపల్లి సర్పంచ్ కుమ్మరి గురవయ్య చేతుల మీదుగా క్షయ వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలుగూరి సైదమ్మ, పంచాయతీ కార్యదర్శులు, అక్షయతేజ, ఫరీద్,ఆరోగ్య విస్తీర్ణఅధికారి ఉపేందర్, టీబి సూపర్వైజర్ నిమ్మల వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎంలు ఉమామహేశ్వరి, పద్మావతి పాల్గొన్నారు.

బోనాల వేడుకలో ఎంపీపీ

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని భక్తాలపురం గ్రామంలో నిర్వహించిన బోనాల వేడుకలో ముఖ్య అతిథిగా ఎంపీపీ నెమ్మాది భిక్షం సతీసమేతంగా పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు బోనాలు,డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, నల్లపు రామ్మూర్తి, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

నాణ్యతా ప్రమాణాలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో 5 లక్షల రూపాయల ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో మండల పరిధిలోని గ్రామాలన్నింటిని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, ఉపసర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకట్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్‌రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, మండల ఉపాధ్యక్షులు అన్నెం పెద్దఅంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు అన్నెంఅంజిరెడ్డి, ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షులు జిల్లా బోసుబాబు, మండల యూత్ ఉపాధ్యక్షులు అంబడిపూడి రవి కుమార్,శ్రీకాంత్



తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా (నేడు) బుధవారం జరిగే ఇంటర్ పరీక్షలకు నేరేడుచర్ల మండలపరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్‌ఫస్టియర్ 274 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు కలిపి వార్షిక పరీక్షలకు హాజరవు తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీఎస్‌మాధవి,డీఓనిరంజన్‌రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామ దేవత శీతల మాత (బొడ్రాయి) అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలో బొడ్రాయి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితుల నడుమ బొడ్రాయికి జలాభిషేకం జరిపి అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఐదేండ్లకింద బొడ్రాయి పునర్‌ప్రతిష్ఠించిన నాటి నుండి పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.భక్తుల కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మా మధుసూదన్, పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమరి సత్యబాబు, నీలా సత్యనారాయణ, రామినేని శ్రీని వాసరావు,చందు నాగేశ్వరరావు,సట్టు నాగేశ్వరరావు, వేముల రాముడు, సుంకర సత్యనారాయణ, వేముల పుల్లయ్య, సుంకర నాగయ్య, సన్నీరు మురళి, భీమయ్య, ఆలేటి సత్యనారాయణ, గంధం పాండు, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేదర లలిత, బెజవాడ శ్రావణ్,ఖాజా మొయినుద్దీన్, ఉపేందర్‌గౌడ్, బీజేపీ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజుయశ్వంత్, సట్టు నాగేశ్వరరావు, గోపాల్, శంకర్ పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-తుంగతుర్తి

నేటి నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ కోసం మూడు సెంటర్లు కేటాయించారు.ఇందులో మొత్తంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు 496 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం574 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.వీరి కోసం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షాకేంద్రాలను కేటాయించారు.గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సీఎస్‌గా దుర్గాభవాని, డీఓగా గుండగాని శ్రీనివాస్,సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సీఎస్‌గా శ్యామలత, డీఓగా సతీష్,ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సీఎస్‌గా ప్రభాకర్‌రెడ్డి, డీఓగా లింగయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు.పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని, విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని అధికారులు తెలిపారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షాకేంద్రాల లోపలికి అనుమతించబడదని, విద్యార్థుల సకాలంలో హాజరు కావాలని అధికారులు తెలిపారు.

25న హుజూర్‌నగర్‌కు సీపీఐ(ఎం) జనచైతన్యయాత్ర రాక

నవతెలంగాణ-మేళ్ళచెర్వు

ఈనెల 25న హుజూర్‌నగర్‌కు సీపీఐ(ఎం) జనచైతన్యయాత్రరానున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు కోరారు.మేళ్లచెర్వు ఉమ్మడి మండలకేంద్రంలో మంగళవారంసీపీఐ(ఎం), ప్రజా సంఘాల మండల జనరల్ బాడీ సమావేశంకందుల సుందర్



మౌలేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 8 ఏండ్ల కాలంలో పేదలపై, అనేక భారాలు మోపుతున్నారని తెలిపారు.మోడీ దేశాన్ని కార్పొరేట్ సంస్థలు అంబానీ, ఆదాని చేతుల్లో పెట్టారని విమర్శించారు.మతతత్వ విధానాలకు దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం), బీజేపీ, ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఢిల్లీ నడిబొడ్డున వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా 12 మాసాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేసి రైతులు 750 మంది బలిదానం స్ఫూర్తితో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించారన్నారు.ఈ నెల 17న వరంగల్‌లో సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర ప్రారంభమై 25న హుజూర్‌నగర్‌లో బహిరంగసబ ఉంటుందన్నారు.ఈ సభకు కార్మికులు, రైతులు, పేదలు, యువకులు వేలాది మందిగా తరలొచ్చి విజయవంతం చేఆయలని కోరారు.అనంతరం కారల్‌మార్క్స్ 131 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాల కార్యదర్శులు వట్టెపు సైదులు, కందుల సుందర్, మల్లేశ్వర్‌రెడ్డి, భూలక్ష్మీ, స్వామి, సాలే వెంకటేశ్వర్లు, అంజి, జంగాల పుల్లయ్య, మోహన్‌రెడ్డి, శంకర్, మంగయ్య శంకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సీపీఆర్ విధానంపై అవగాహన అవసరం

- ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తియాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

విద్యార్థులు సీపీఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని గాయత్రి నర్సింగ్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తియాదవ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని వికాస్ ఫార్మసి కాలేజ్, రాయనిగూడెంలో గాయత్రి నర్సింగ్ హోమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్‌విధానంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి అకస్మాత్తుగా గుండెపోటుకు గురైనప్పుడు ఆరు నిమిషాల లోపల ఆక్సిజన్‌ను మెదడుకు చేరవేయడం కోసం సీపీఆర్‌ను నిమిషానికి 120 సార్లు చేయాలన్నారు.మనిషి పడిపోయిన వెంటనే చాతి మధ్య మన రెండు



అరచేతులతో బలంగా అదమాలని, నోటి ద్వారా ఆక్సిజన్ పంపాలన్నారు.ఈ సమయంలో రక్త ప్రసరణ చాలా ముఖ్యమని, కనీసం 20శాతం రక్త ప్రసరణ జరిగినా మనిషి బతికే అవకాశం ఉందన్నారు.అంబులెన్స్ వచ్చిన తర్వాత ఏఈడీ, వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించాలన్నారు.అనంతరం మనిషి నమూనా బొమ్మతో సీపీఆర్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ మోరె కిషోర్, డాక్టర్ నీలమ్మ, డాక్టర్ స్వరూపరాణి, వీరబోయిన లింగయ్య, బారీఅశోక్‌కుమార్,చల్లా రామారావు,శివ, షణ్ముఖి, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ వరం

నవతెలంగాణ-దేవరకొండ

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధ వరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 69 మందికి రూ.27.50 లక్షల సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎంసహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థికసాయం చేస్తుందన్నారు.సంక్షేమ పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ,మున్సిపల్ వైస్ చైర్మెన్ రెహత్‌అలీ, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, కేతావత్ బాలునాయక్, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, టీవీఎన్.రెడ్డి, లోకసాని తిరుపతయ్య ,యుగంధర్‌రెడ్డి, సురేష్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రవీందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని తూర్పు గూడెం ప్రాథమిక పాఠశాలలో



ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి ఆధ్వర్యంలో మంగళవారం స్వపరి పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేశారు. అనంతరం వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ పాల్గొన్నారు.

కొల్లూరు గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పదోన్నతులు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ,పద్మ కుమారి, రాములు, విజయ్ కుమార్ ,అరుణకుమారి, సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ అరుణ్ జ్యోతి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరాలంటే క్రమశిక్షణ తో కూడిన విద్య అవసరమని మండల విద్యాశాఖాధికారి పి నాగవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బంజారాహిల్స్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వపరిపాలనా దినోత్సవం లో ఆయన మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన



విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో బంజారాహిల్స్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, విద్యా కమిటీ చైర్మన్ జీ అర్జున్, ఉపాధ్యాయులు లక్ష్మీ, అయిలయ్య , సూదిల్, పాల్గొన్నారు.

మండలంలోని వడపర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ శ్రీ ఎలిమినేటి క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ఒక్కరోజు ఉపాధ్యాయులు అయినా విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజు, ఉపాధ్యాయులు శైలజ,రమేష్, ఉపేంద్రా దేవి,భాస్కర్ వార్డు సభ్యులు ఎర్ర మహేష్,పిల్లల తల్లిదండ్రులు పాండు, ఆంజనేయులు పాల్గొన్నారు..

హెచ్ఐవికి నివారణ ఒక్కటే మార్గం

నవతెలంగాణ- రామన్నపేట

హెచ్ఐవికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని హెచ్ఐవి లింక్ వర్కర్ బాల జ్యోతి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో, చైల్డ్ ఫండ్ ఇండియా (ఎన్జీవో) సంస్థ ద్వారా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ ద్వారా సోకుతుందని ఆమె తెలిపారు. రక్షణ లేకుండా సెక్స్ లో పాల్గొనడం, హెచ్ఐవి ఉన్నవారికి వాడిన సూదులు, సిరంజిలను ఇతరులకు వాడటం, హెచ్ఐవి సోకిన వారి రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా హెచ్ఐవి వస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర, పీహెచ్ఎన్ రమణమ్మ, డి ఆర్ పి బిక్షమయ్య, సూపర్వైజర్ జయకుమార్, ఎల్ టి అశ్విని, హెచ్ఐవి లింక్ వర్కర్, ఏఎన్ఎం స్రవంతి, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీని ఆశీర్వదించండి'

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

ప్రజలు టీడీపీని ఆదరించి ఆశీర్వదించాలని జీవన్ కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి టీడీపీ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారితో కలిసి పాల్గొన్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీచేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు కన్వీనర్ ఏర్పుల్ సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కన అప్పారావు. నాయకులు ఎర్రజల్ల లింగయ్య. అవ్వారి సుబ్బారావు, షరీఫ్, కొలను వేణుగోపాల్ రెడ్డి, నెట్టు శ్రీకాంత్, ముత్యాల విజయ్ కుమార్, పాషా. గడ్డం కృష్ణయ్య, వలిగొండ మాధవ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పట్టణంలో బయల్పడ్డ పురాతనమైన నిర్మాణాలు

- రాతి స్తంభాలు, సింహాళీయ విగ్రహం, శాసనం



నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో ఉన్న కోటగడ్డ, కందకం వద్ద ఉన్న స్థలంలో మున్సిపల్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఇటీవల మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రణాళికల రూపొందించారు. అందులో భాగంగా జెసిబి తో పనిచేస్తున్న సమయంలో పురాతనమైన కట్టడానికి సంబంధించిన రాతి స్తంభాలు విగ్రహాలు సింహయాళీలు,సమీపంలోని పాత ఇంటీ కూల్చ వేసినప్పుడు చేసిన తవ్వకాలలో రాతి శాసనం బయటపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు వేంటనే సంఘటన స్థలం వద్దకు వచ్చి పనులను నిలిపివేశారు. ఈ సమాచారని హైదరాబాద్ పురావస్తు శాఖా అదికారులకు తెలియజేశారు. పురావస్తు శాఖ అధికారులు అందుబాటులో ఉన్న చరిత్ర కారులను కొందరిని పిలిచి ప్రాథమిక సమాచారం సేకరణ చేశారు. 12వ శతాబ్దంలో ఆరో త్రిభువనమలు ఈ కోటను నిర్మించినట్లు చరిత్రకారులు చెప్తున్నారు. ఈ దుర్గము కాకతీయుల తర్వాత రేచర్ల పద్మనాయకులు, కుతుబ్ షాయిలు, అసఫ్జాయిలు, సర్దార్ సర్వయి పాపన్న పరిపాలించారు. రాచకొండ కేంద్రంగా రేచర్ల పద్మ నాయకులు ఈ ప్రాంతాని పరిపాలించారు.శైవ, బౌద్ధ, జైన మత ఆచారాలను పాటించినట్లు తెలిసింది.. వారి యొక్క పాలిత ప్రాంతాలకు ఎనిమిది వైపుల విభజించి అ వైపులలో కాలభైరవ విగ్రహాలను ప్రతిష్టించే అనావాయితి ఉందని చరిత్ర కారులు చేప్పుతున్నారు.

శాసన సారం..

13వ శతాబ్దపు తెలుగు లిపిలోరాసిన కాకతీయ ప్రతాప రుద్రదేవాహరాజుకాలం నాటిదని పెర్కోన్నారు.

మహామండలేశ్వరుడైన కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజు పాలిస్తుండగా శక సం.లు 1240, కాళయుక్తి సం. ఆషాఢ శు.15/ పౌర్ణిమ గురువారం అనగా క్రీ.శ. 1318 జూన్ 14వ తేదీన భువనగిరి చెందిన అష్టాదశప్రజలు (వివిధ వృత్తుల ప్రజలు), మహారాజుకు, లెంకలకు, అధికారులకు, కరణాలకు, తమకు పుణ్యంగా ఆవూరి అనగా భువనగిరి శ్రీవీరభద్రేశ్వర దేవరకు, పురోహితులకు, అంగభోగ నిమి, బలంజలు పెఱుకలో తెచ్చిన బండారం)ను పెఱుకకు సోవందు ప్రతిమలకుగాను ఫలం నిమిత్తం, వాకలు అసిబెనులు అయిదు పొంకలు దీపానికి వడ్డెలగండె గానుగు నూనె నిత్యం సోలెడు నూనెను ఆచంద్ర(ఆ సూర్య, చంద్రులున్నంతవరకు) చెల్లేటట్లు ధారవోసినాము. ఈ క్రమం చెల్లించటం పుణ్యం. అని రాసి ఉన్నట్లు శ్రీరామోజు హరగోపాల్ తెలిపారు.

గతంలో బయటపడ్డ కాల భైరవుడు





గతంలో భువనగిరి ఖిలా కింద వ్యవసాయ పొలాల వద్ద ఉన్న కోటగడ్డ తవ్వు తుండగా కాలభైరవ విగ్రహం బయటపడింది.ఆ విగ్రహాన్ని ప్రస్తుతం కోట నుండి ఖీల్లా పైకి వెళ్తున్న ప్రారంభ ద్వారం వద్ద ప్రతిష్టించారు.

భూములు అక్రమంగా బదలాయింపులు

భువనగిరి ఖీల్లాకింద ఉన్న కందకం, కొటాగడ్డలు అక్రమంగా బదలయింపులు చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఖీల్లాకు సంబంధించిన భూములను పూర్తిగాసర్వే నిర్వహించి హద్దులు నాటాలని కోరుతున్నారు

పురావస్తు శాఖవారు భూమి ని స్వాధీనపర్చుకొవాలి.

వరంగల్ మాదిరిగా ఏర్పాటు చేయ్యాలి

పురావస్తు శాఖ వారు కోటగడ్డ భూమిని స్వాదీనపరచుకొని తవ్వకాలు జరపాలని కోరుతున్నారు. బయటపడే రాతిస్తంభాలు,విగ్రహాలు, శాసనలను అక్కడనే నిర్మాణలు, ప్రతిష్ఠాపన చేసిన వరంగల్ జిల్లాలో మాదిరిగా పురావస్తు పార్క్ పర్యటకులు, పట్టణ ప్రజలు ఆకట్టుకునే విధంగా తీర్చదిద్దాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు . భువనగిరి కోట చరిత్ర తో మ్యూజియం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

నవతెలంగాణ- ఆలేరు టౌన్



మండల కేంద్రంలో నేటి నుండి ఇంటర్మీడియట్ ప్రథమ , ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి . ఇంటర్మీడియట్ కళాశాల, ఆర్పి, ఆర్పి గురుకుల కళాశాలలో జనరల్ పరీక్షలు మరియు ఒకేషనల్ తరగతుల విద్యార్థుల పరీక్షలు విద్యాశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించనున్నారు. ఇన్విజిలేటర్స్ , కాలేజీ స్టాఫ్ విదులు నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం 270 మంది, ద్వితీయ సంవత్సరం 440 మంది 710 మంది, ఆర్పిఆర్పి కళాశాల ఒకేషనల్ ,జనరల్ విద్యార్థులు పరీక్షల్లో హాజరుకానున్నారు. ప్రతి విద్యార్థి 8:30 నిమిషాలకు కళాశాలకు చేరుకోవాలి. 9 గంటలకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దాటిన అనుమతించబడదని పరీక్ష నిర్వాహణ అధికారులు చెబుతున్నారు. సమయపాలన పాటించాలని కోరుతున్నారు.

పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ చల్ల ప్రభాకర్ రెడ్డి

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అన్ని ఏర్పాటు చేశాము. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు త్రాగునీరు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షా పత్రాలు తీయడం , పరీక్షల అనంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలోనే పరీక్ష పత్రాలను సేల్ చేయడం జరుగుతుంది. విద్యార్థులు సమయపాలన పాటించాలి. ఒక నిమిషం పరీక్ష సమయానికి లేటు వచ్చిన పరీక్షలకు అనుమతించబడదు.

రామన్నపేట : ఈనెల 15 నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం అధికారులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ హిందూ జూనియర్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్ లో 145 మంది విద్యార్థులు, 16 నుండి ప్రారంభం కానున్న ద్వితీయ సంవత్సర 153 మంది విద్యార్థులు, శ్రీ హిందు జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 233, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 260 హాజరుకానున్నారని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెంట్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని, ఒక్క నిమిషం ఆలస్యము నిబంధన అమల్లో ఉంటుందని, పరీక్ష రాసి విద్యార్థులు అర్థగంట ముందే పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని సూచించారు.పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా భాగ్యలక్ష్మి, శ్రీ హిందూ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిండెంట్‌గా నరసింహారెడ్డి, గట్టు మల్లయ్య వ్యవహరిస్తారన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని 23వ వార్డులో బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మంగళవారం ప్రారంభించారు. ప్రజలకు కంటి వైద్య పరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 20 రోజులు గడిచిన కూడా అద్దాలు పంపిణీ కావడంలేదన్నారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు యాదగిరి పోచయ్య పెంటమ్మ ఎల్లమ్మ రమణ సుధా రేణుక లావణ్య రాధిక మహేందర్ దేవేందర్ నర్సింగరావు ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు నాగరాజుకు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం పోచమ్మ గుడి ఆవరణలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు మంగళపల్లి నాగరాజు సేవా దృక్పథాన్ని అభినందిస్తూ ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందం , సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొట్ల చాణక్య, సంస్థ వ్యవస్థాపకులు బొట్ల సంపత్, కంతుల శంకర్, బండ శీను తదితరులు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత'

నవతెలంగాణ -రామన్నపేట

ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవడం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని ఉద్దీపన చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.



మంగళవారం మండలంలోని నిర్నెముల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పంచమ మహోత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరాం యూత్ సభ్యులు శాలువాలతో మాజీ ఎమ్మెల్యే వీరేశమును సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్, ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, కొమ్ము శఖర్, వైద్యం సాయి, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, చిన్నపాక రమేష్, నోముల విష్ణు, సుర్వి రమేష్, రాపోలు ఉపేందర్, అజర్, తెల్ల శఖర్, బిఆర్ఎస్ నాయకులు, నిర్నెముల గ్రామ ప్రజలు, సాయిరాం యూత్ సభ్యులు ఉన్నారు.

కొండేటి మల్లయ్య పూజలు

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని నిర్నేముల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండేటి మల్లయ్య మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ



అధ్యక్షుడు జమీరుద్దీన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఎజాత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురుకు శివ, మండల మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ మైబూబ్ అలీ, పద్మశాలీ సంఘం మండల ఉపాధ్యక్షుడు సంగిశెట్టి బాబు, ఎల్లంకి గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపాముల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన కొండేటి

రామన్నపేట పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ నోముల ఉపేందర్ ఇటీవల హార్ట్ ఎటాక్ తో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జమీరొద్దీన్ తదితరులు ఉన్నారు.

అలరిస్తున్న జాతీయస్థాయి నాటిక పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటికపోటీలు మంగళవారం 5వ రోజుకు చేరుకున్నాయి.పోటీలను నాగేంద్ర ఐటీ కాలేజ్ ప్రిన్సిపాల్ మందడి రాంరెడ్డి,డాక్టర్ శ్రీనివాస రాజు,ఎస్బీఐ రిటైర్డ్ మేనేజర్ ఎస్.రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారం భించారు. సమతా గురు కులం గుంటూరు వారిచే 'పల్నాటియుద్ధం' పద్య నాటిక, లక్ష్మీనృసింహ కళామండలి హైదరాబాదు వారిచే 'మలిసంధ్య' సాంఘిక నాటికను ప్రదర్శించారు.నాటిక పోటీలు ప్రేక్షకులకు అలరించాయి.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళా మండలి అధ్యక్ష కార్యదర్శులు భుజంగరావు, పులి కృష్ణమూర్తి, కార్య నిర్వాహక కార్యదర్శి రామవతారం మామిడాల ఉపేందర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బుద్ధవనాన్ని సందర్శించాలని దలైలామను ఆహ్వానించిన మల్లేపల్లి లక్ష్మయ్య

నవతెలంగాణ-నాగార్జునసాగర్



బుద్ధవనాన్ని సందర్శించాలని బుధవారం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ధర్మశాలలో దలైలామను సోమవారం కలిసి ఆహ్వానించారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కృష్ణానది తీరంలో 274 ఎకరాల విస్తారమైన ప్రదేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన బుద్ధవనాన్ని సందర్శించడానికి దలైలామా ఆసక్తిని ప్రదర్శించారని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.మార్చి 13న ధర్మశాలలో పరమ పూజ్య దలైలామాను కలుసుకొని బుద్ధ వనాన్ని సందర్శించాలని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.2006లో కాలచక్ర యాత్రలో భాగంగా దలైలామా బుద్ధ వనంలో నాటిన రావి మొక్క వృక్షంగా మారిందని, వాటి ఛాయాచిత్రాలను అందించారు. బుద్ధవనం జ్ఞాపికను అందజేశారు.బుద్ధవనం ప్రత్యేకతలు, నిర్మాణ శైలి, అపూర్వమైన శిల్ప సంపద గురించి దలైలామాకు వివరించారు.కన్సల్టెంట్ విషయ నిపుణులు ఈమని శివనాగిరెడ్డి ఈ సందర్భంగా ఆయన రాసిన బుద్ధిస్టు ఆర్కియాలజీ ఇన్ తెలంగాణ చారిత్రక పుస్తకాన్ని దలైలామాకు బహూకరించారు.ప్రత్యేక అధికారితో పాటు ఓఎస్డీ కే.సుధాన్‌రెడ్డి. సలహాదారు ఆచార్య సంతోష్‌రౌత్, బౌద్ధ అభిమానులు కేకే రాజా, రామకృష్ణారాజులు తదితరులు పాల్గొన్నారని మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.

ఖురానేపాక్ సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-డిండి

ఖురానేపాక్ మహిమలు, హజరత్ గౌస్ ఉల్ ఆజాం యొక్క గొప్పలు గురించి స్థానిక మైనార్టీ షాదీఖానాలో బుధవారం రాత్రి ఏడు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రషీద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీరే తారిఖత్ అల్లామా - మౌలానా హజ్రత్ అలీపాష ఖాద్రి చే అల్లాపాక్, ఖురానేపాక్ అంశాలపై ప్రత్యేక ప్రసంగం ఉంటుందని ఆయన తెలిపారు. హజ్రత్ అలామా - మౌలానా షా మహమ్మద్ షహదత్ హుస్సేన్ ఖాద్రి, హజ్రత్ అలామా మౌలానా మొహమ్మద్ అన్వర్ ఖాద్రి, హజరత్ అలామా మౌలానా మహమ్మద్ గౌస్ అన్వర్ ఖాద్రీ లు పాల్గొంటున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు.సమావేశానికి డిండి గ్రామ, పరిసర ప్రాంత ముస్లిం మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశంలో విజయవంతం చేయాలని కోరారు.

టీఎస్పీఎస్సీ ఉద్యోగుల ప్రశ్నపత్రం లీకేజీతో తల్లిదండ్రుల్లో ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల టీఎస్పీఎస్సీ నిర్వహించిన ఉద్యోగుల ప్రశ్నపత్రం లీకేజీతో తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని జెఏసీ నేత మారం శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగనియామకాలకు లక్షలాది మంది ఔత్సాహిక విద్యార్థులు సన్నద్ధమవుతున్నారన్నారు.ఇలాంటి నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు విద్యార్థుల తల్లిదండ్రులను కలవరపెడతాయన్నారు.ప్రశ్నపత్రాలు లీకేజీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కురుమేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ఇందులో గెలుపొందిన 8 మంది విద్యార్దులకు రూ.2500బహుమతిగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ అడపాల వాణి, కృష్ణవేణి, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నుంచి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్, సైంటిస్ట్ విదిశారెడ్డి, డాక్టర్ ఇంద్రసేనారావు రిటైర్డ్ సైంటిస్ట్ హెడ్‌బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రీజినల్ లేబరేటరీ ముంబై,సాయికృష్ణ పాల్గొన్నారు. ఆహార పదార్థాలలో కల్తీ జరిగినప్పుడు గుర్తించడం ఎలా అనేది వివరించారు.ఆహార పదార్థాల ాణ్యతని గుర్తించడం గురించి వివరించారు. ఐఎస్ఐ మార్క్ గురించి వివరించారు.

పెద్దమ్మతల్లి జాతరలో జయవీర్‌రెడ్డి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పినవూర గ్రామంలో ప్రతిరెండేళ్ల ఒకసారి జరిగే పెద్దమ్మ తల్లి జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది.మహిళలు నృత్యాలు చేస్తూ ప్రభలతో తరలివచ్చారు. ఉత్సావాలకు హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర యువజననాయకులు కుందూరు జయవీర్‌రెడ్డికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు.అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, కోమటికుంటతండా మాజీ సర్పంచ్ రమావత్ బిచ్చునాయక్,యూత్‌కాంగ్రెస్‌నాయకులు మునిలాల్ పాల్గొన్నారు.

చలకుర్తిలో కంటి వెలుగు పరీక్షలు

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం చలకుర్తిలో కంటి పరీక్షలు కొనసాగు తున్నాయి.శిబిరాల వద్దకు వెళ్లి ప్రజలు కండ్ల పరీక్షలు చేయించు కుంటున్నారు.అవసరమున్న వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నారు.గ్రామంలో ఇప్పటి వరకు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బిర్లా,సూపర్‌వైజర్ స్లీవమ్మ, ఏఎన్ఎంలు రేణుక,చంద్రకళ,డీఓ కొండల్, ప్రవళిక, ఆశా వర్కర్లుమంగమ్మ, కలమ్మ, కల్పన, ప్రమీల,అరుణ, ఉమ పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లాలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. పరంగి రాము కోరారు.మిర్యాలగూడలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు.పగలంతా పరీక్షలకు వెళ్లి రాత్రిపూట చదువుకు సిద్ధం కావాల్సి ఉంటుందన్నారు.కానీ వేళాపాళా లేకుండా కరెంట్ కోతలు విధిస్తున్నారన్నారు.విద్యుత్ పోయిన ప్రతిసారి విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటుందన్నారు.రాత్రిపూట, తెల్లవారుజామున చదువు ప్రశాంతంగా సాగుతుందని ,కరెంట్ పోయినప్పుడల్లా తిరిగి రావడానికి అరగంట, గంట సమయం పడుతుందన్నారు.ఈ సమస్యను సరిదిద్దాలని అధికారులను కోరారు.10వ తరగతి పరీక్షలు ఏప్రిల్-5 నుంచి, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి-15 నుంచి, పాలిటెక్నిక్ పరీక్షలు ఏప్రిల్-24 నుంచి మొదలవుతాయనితెలిపారు. తల్లిదండ్రులు ఎంతో ఆశతో చదివిస్తున్నారని విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ కోసం గంటల తరబడి చదవాల్సి వస్తుందని తెలిపారు.అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి పలు నోటిఫికేషన్లు ఇచ్చిందని, వాటికోసం సిద్ధమవుతున్న వారికి కరెంటు కోతలు అవరోధంగా మారుతున్నాయని విమర్శించారు.మార్చి ఆరంభంలోనే ఇలా ఉందని, ఏప్రిల్‌లోనూ పరీక్షలు ఉన్నాయని, తలచుకుంటేనే భయమేస్తుందని ప్రభుత్వ అధికారులు వెంటనే శ్రద్ధ పెట్టాలని కోరారు.

వర్గీకరణ చేయించుకుంటాం

నవతెలంగాణ-చింతపల్లి

కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వర్గీకరణను పొందకపోతే మాదిగ జాతికి అవమానం తప్పదని ఎంఎస్పీ జాతీయ నాయకులు ఏపూరి రాజు మాదిగ అన్నారు.మంగళవారం బీజేపీ ఆఫీస్ ముట్టడి, రింగ్ రోడ్డు దిగ్బంధం విజయవంతం చేయడానికి నల్లగొండ జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.గత ఎన్నికల్లో బీజేపీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రచారం చేసుకున్నారని కానీ నరేంద్రమోడీ ఈ వాగ్దానానికి అనుకూలంగా పార్లమెంటులో బిల్లు పెట్టలేదని ఆరోపించారు.అందుకనే హైదరాబాదులో ఉన్న బీజేపీ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ పిలుపు ఇచ్చిందని గుర్తు చేశారు.వచ్చేనెల 3వతేదీన బీజేపీ ఆఫీస్ ముట్టడి, నాలుగో తేదీ ఇబ్రహీంపట్నం ఔటర్ రింగ్ రోడ్డు దిగ్బంధం చేస్తామని, ఈ కార్యక్రమాలకు మాదిగ జాతి కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.పాదయాత్ర చింతపల్లి మండలం పోలేపల్లి, గోడకొండ మీదుగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్‌కు చేరింది.పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరు కృష్ణయ్య, దేవరకొండ ఇంచార్జ్ పోతం సహదేవుడు, చింతపల్లి ఇన్‌చార్జి మాసన పెద్దయ్య, సంధ్య,ఏసు, కొండపల్లి రమేశ్ పాల్గొన్నారు.

కోడూరులో 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కోడూరు గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ప్రారంభించారు.అనంతరం ఎంపీపీ పాఠశాలలో రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, సర్పంచ్ గుయ్యనిబాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు మిత్రసంతోష్, డాక్టర్ మణిరత్నం, సీహెచ్ఓ చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్ అత్యారి వేణు, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని కొమ్మాల గ్రామ పరిధిలోని తొట్టిబాయితండాలో కంటివెలుగు కార్యక్రమంపై ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెన్నెలగరాజు, గడ్డం ఉదయ్ ,పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు,పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్,గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మీ పోతరాజు శిరీష పాల్గొన్నారు.

అవినీతి తెలంగాణగా మార్చిన ఘనత టీఆర్ఎస్‌దే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి అవినీతి తెలంగాణ గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వైఎస్ఆర్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం హుజూర్‌నగర్,గరిడేపల్లి మండలాల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతు న్నాయన్నారు.అవినీతితో సంపాదించిన నల్లధనంతో మరోసారి అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు.ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.రాష్ట్రంలో 3600 కిలోమీటర్లు పాదయాత్ర వేసి ప్రజా సమస్యలను వైఎస్ఆర్‌టీపీ తెలంగాణ అధ్యక్షురాలు షర్మిల తెలుసుకుందన్నారు.రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు.వైఎస్ఆర్ పాలనలో ప్రజా సంక్షేమ పథకాలు తెచ్చి అమలు చేశారన్నారు.అనంతరం గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కొనతం రామిరెడ్డిని నియమిస్తూ నియామకపత్రాలు అందజేశారు.అదేవిధంగా లక్ష్మీపురం శాఖ అధ్యక్షుడిగా పుష్ప శ్రీనివాస్‌రెడ్డిని నియమించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మురళి ప్రసాద్, నాయకులు మద్రి రవీందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గుర్వారావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బంగారు పతకం గ్రహీతలకు ఘనసన్మానం

నవతెలంగాణ-డిండి



ఇటీవల కర్నాటక రాష్ట్రం ఉడిపిలోని ఎంజీ స్టేడియంలో జరిగిన 18వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బంగారు పతకం సాధించి డిండి గ్రామానికి విచ్చేసిన స్థానిక ఆర్పీఆర్పీ పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు.స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఆర్పీఆర్పీ పాఠశాల వరకు ఊరేగింపుతో తీసుకెళ్ళి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ లో సిహెచ్. కీర్తన 2000 మీటర్ల చేసులో బంగారు పతకం, అవుట అఖిల 1500 మీటర్ల పరువు పందెంలో బంగారుపతకం, ఎం.శృతి, కె.సింధు, సిహెచ్. శైలజ మిడ్లే రిలే పరుగు పందెంలో బంగారు పతకాలను సాధించడం పాఠశాలకు గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, ఎంపీటీసీ 2 ఆమనగంటి రాధిక కృష్ణ, గ్రామ నాయకులు బొల్లె శైలేష్, గిరమోని శ్రీనివాసులు, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, భీముడునాయక్, పున్న దినేష్, గడ్డమీది సాయి, ఎంఎ కలీం, బి.సాయిబాబు, నూకం చంద్రయ్య కటికర్ల కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరామ్ జయంతిని విజయవంతం చేయండి

పెద్దవూర :హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు జరగబోయే మాన్యవర్ కాన్షీరామ్ 89వ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ కోరారు.మంగళవారం బహుజన సమాజ్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ .కార్యక్రమానికి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, స్టేట్ మహిళ కన్వీనర్ నర్ర నిర్మల హాజరవుతున్నారన్నారు.వెనుకబడిన వర్గాలు రాజకీయాలు చేయలేరని భావించే బహుజన ప్రజలు మాయావతిని నాలుగుసార్లు సీఎంగా చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్,నియోజకవర్గ ట్రెజరరీ రేపాక నర్సింహ, పెద్దవూర మండల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు,తిరుమలగిరి సాగర్ అధ్యక్షులు అంగోతు శివ తదితరులు పాల్గొన్నారు.

డిండి: మండలకేంద్రంలోని బహుజన సామాజ్ పార్టీ కార్యాలయంలో మాన్యవర్ కాన్షీరాం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్, సీనియర్ నాయకులు బూసిపాక చంద్రయ్య, నియోజకవర్గ నాయకులు ఎర్రయాదయ్య, స్థానిక నాయకులు సింగజోగి పాండయ్య, మహ్మద్‌జహంగీర్, యాదయ్య శ్రీను పాల్గొన్నారు.

కన్నుల పండువగా పెద్దమ్మ తల్లి జాతర

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పినవూర గ్రామంలో ప్రతి రెండేండ్లకోసారి జరిగే పెద్దమ్మ తల్లి జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. పూజారులు ఉదయం ఆలయం వద్ద హోమం నిర్వహించి అనంతరం అమ్మవారి కల్యాణం జరిపించారు.భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు.మహిళలు నృత్యాలు చేస్తూ ప్రభలతో తరలి వచ్చారు.ఈ జాతరకు పెద్దవూర, పీఏపల్లి, తిరుమలగిరిసాగర్,మల్లేపల్లి మండలాల నుంచి అధిక సంఖ్యలో గిరిజనులు ప్రజలు వచ్చారు.ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టేబోయిన గురువయ్య నాయక్,మన్నెం రంజిత్‌యాదవ్ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కసిరెడ్డి అనిత మేఘశ్యామ్‌రెడ్డి, బానావత్ శంకర్‌నాయక్,నడ్డి లింగయ్య, కిషన్,భీకోజి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు రమావత్ రవినాయక్,తేరా మాధవరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలక బృంద సభ్యుడు శంకరయ్య

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ జెడ్పీహెచ్ఎస్‌ను మంగళవారం రాష్ట్ర పరిశీలక బృంద సభ్యుడు మాదగాని శంకరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు , ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులను ఏ,బీ,సీ గ్రూపులాగా విభజిస్తూ సీ గ్రూపు విద్యార్థులను మెరుగుపరచుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాలు ప్రోత్సాహకాన్ని వారి కుమారుని పేరు మీద ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవపాల, ఉపాధ్యాయులు స్వామి ,లతీఫ్ ,నాగయ్య , నజీర్ ఉన్నిసా , కోనేటి కృష్ణ , మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాష్ట్ర పరిశీలన బృథం సభులు మాదగొని శంకరయ్య సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి మోటివేషనల్ క్లాస్ ను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికకర్ మాధవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న ప్రజాప్రతినిధులు , ప్రజలు

నవతెలంగాణ -మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామ చివరిలోని జిల్లాపేట చెరువులో నల్గొండ మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తుండడంతో విషయం తెలుసుకున్న కొరటికల్ గ్రామ ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు మంగళవారం ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాపేట చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని మండిపడ్డారు . ఇదేంటది ప్రశ్నించిన గ్రామ ప్రజలపై దాడులు చేసేందుకు సైతం ట్రాక్టర్ యజమానులు సిద్ధమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



స్థానిక సన్ షైన్ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవ తెలంగాణ- చండూర్

మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ హై స్కూల్‌లో మంగళవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించారు. సీఎంగా వెంకటేష్, మంత్రిగా కె.చరణ్ తేజ్, ఎమ్మెల్సీ కవితగా శివాని, ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిగా మహేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డిగా జి లోకేష్, బండి సంజయ్ గా హరిబాబు ,కరస్పాండెంట్ గా కార్తీక్, ప్రిన్సిపాల్ గా మహేందర్ ,ఇతర రాజకీయ నాయకులుగా వ్యహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులు ప్రదానం చేశారు. డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపాల్ రవికాంత్ , లతీఫ్ పాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమతులు లేని 6 ట్రాక్టర్ల సీజ్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రభుత్వ అనుమతులు లేకుండా తిరుగుతున్న 6 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు చెక్ పోస్ట్ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.మంగళవారం నాగార్జునసాగర్ పరిధిలో అనుమతులు లేకుండా తిరుగుతున్న 6 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలియజేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పన్ను కట్టకుండా రవాణా చేస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సందేహాల నివృత్తికి కంట్రోల్ రూం ఏర్పాటు

- **కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి**

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నేటి నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కంట్రోల్ రూం 9100757561, 7670894785 నంబర్ కు గాని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్ లు 040-24601010,24655027 ఫోన్ చేసి లేదా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి డిఐఈఓ ఫోన్ నంబర్ 9848309004 కు ఫోన్ చేసి పరీక్ష నిర్వహణ లో తమ సమస్య,సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు.అదే విధంగా పరీక్ష పట్ల మానసిక సమస్య,భయం ఉన్న విద్యార్థులు టెలీ మెడిసిన్ నంబర్ 14416 నంబర్ కు ఫోన్ చేస్తే మానసిక సమస్య ను దూరం చేసి పరీక్షలకు ఎటువంటి భయం,ఆందోళన లేకుండా హాజరు అయ్యేలా సైకాలజిస్ట్ సలహాలు,కౌన్సిలింగ్ అంద చేస్తారన్నారు.హాల్ టికెట్‌లు అందని విద్యార్థులు తమ హాల్ టికెట్ లను tsbie.cgg.gov.in వెబ్ సైట్ నుండి నేరుగా డౌన్ లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్రావు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ఇంటర్ పరీక్షకు 507 మంది హాజరుకానున్నారని హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీసీ గురుకుల కళాశాల, పెద్దవూరకి చెందిన న్యూ విజన్, కేజీబీవీ, ఎస్టీ మైనార్టీ కళాశాల విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.మంగళవారం పరీక్ష విధివిధానాలపై ఇన్విజిలేటర్లతో తో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్ ప్రిన్సిపాల్ పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రారంభంకానున్న వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ గంధం మోహన్‌రావు, డిపార్ట్మెంటల్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.పరీక్ష విధులకు హాజరయ్యే ఇన్విజిలేటర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతవాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దాపురం ఆదర్శ కళాశాల, గుర్రంపోడు ఆదర్శ కళాశాల విద్యార్థులు హాజరుకానున్నట్టు తెలిపారు.మొదటి సంవత్సరంలో 373 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 385 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు పరీక్ష కేంద్రం వద్ద గుమి కూడా వద్దన్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఒక్క నిమిషం నిబంధన ఉన్నందున విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.అవసరమైన తాగునీరు, మూత్ర శాలలు, వైద్య సదుపాయాలు కల్పించినున్నట్టు తెలిపారు.

రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి

నవతెలంగాణ-నిడమనూరు

రానున్న యాసంగి ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యసంగి సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం క్వింటాల్‌కు రూ.2060 చెల్లించి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా చూసేలా తగిన ప్రణాళికలు తయారు చేశామని పేర్కొన్నారు. రైతులూ తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయాలు చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు.అనంతరం హమాలీలకు లైసెన్స్‌లను అందించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నర్సింగ్ లచ్చయ్యగౌడ్, నాగరాజు,కాశీం, దిలీప్‌కుమార్, నారాయణరెడ్డి,శ్రీనివాసరావు,రేపాకుల శ్రీను,మోహన్‌రావు,మార్కెట్ కార్యదర్శి శ్రీపాద వేణుకుమార్,సిబ్బంది పాల్గొన్నారు.ం

పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



విద్యార్థులు లక్ష్యసాధన కోసం పట్టుదలతో ప్రణాళికబద్ధంగా, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి మేడి హరికృష్ణ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూపొందించిన 'భవిష్యత్ ప్రణాళిక' పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు . ఈ కార్యక్రమంలో పాఠశాల , ఉపాధ్యాయులు సరోజిని,సిహెచ్.శ్రీనివాస్, యం.ఉమదేవి,ఖధీర్, కృష్ణమూర్తి, ఆరోగ్యమ్మ అమీర్, యువనాయకులు మట్టిపల్లి లింగస్వామి, నాగరాజు,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సాగర్ల

నవతెలంగాణ -మునుగోడు



గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మునుగోడు మండలంలోని కల్వలపల్లి గ్రామానికి చెందిన సాగర్ల మల్లేష్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించిన గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా సదస్సులో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ లో అవుకతోకలు జరగకుండా ఉండాలంటే నగదు బదిలీ చేయడం ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం వల్ల వారికి నచ్చిన చోట నచ్చిన గొర్రెల్ని కొనుక్కునే అవకాశం ఉందన్నారు.

భారత రాజ్యాంగం విశిష్టత అంశంపై విస్తృతోపన్యాసం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్థానిక ఎన్జీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై విస్తృతో పన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగము దాని తాత్విక పునాదులను గూర్చి విద్యార్థులకు వివరించారు. అలాగే గ్రామీణ విద్యార్థులకు కూడా సివిల్ సర్వీస్ పరీక్షల పైన అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ శీలం యాదగిరి, అధ్యాపకులు ఈదులకంటి యాదగిరిరెడ్డి, ఏ. మల్లేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాల తోడ్పాటు

నవతెలంగాణ-దామరచర్ల

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు తోడ్పడతాయని మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్ తెలిపారు. దామరచర్ల మండలంలోని నర్సాపురం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఒకటవ తరగతి విద్యార్థులు చక్కగా అలంకరించబడి పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్. మంగ్యానాయక్, గ్రామసర్పంచ్ వేణుగోపాల్, పాపానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, హరికిషన్, భాష, వెంకన్న, రాధా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్ భవన్ ఘెరావ్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-డిండి

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి, యంజీ యూనివర్సిటీ ఇన్‌చార్జి పున్న దినేష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ప్రధాన నిందితుడైన సెక్రెటరీ ప్రవీణ్‌ను కఠినంగా శిక్షించాలని, చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.పేపర్‌లీకేజీకి నిరసనగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో రేపు నిర్వహిస్తున్న రాజ్‌భవన్ ఘెరావ్ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

గురుకుల పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి

-దరఖాస్తుకు రేపు చివరి రోజు

-గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమా

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

నాలుగో తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాలలో అడ్మిషన్ పొందేందుకు ఈనెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమా పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని గ్రామంలో గల చిన్న నారాయణపురం గ్రామంలో గల బాలికల గురుకుల పాఠశాలలో విలేకరులతో ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు గురుకుల పాఠశాలను ప్రవేశ పరీక్ష రాసి అడ్మిషన్ పొందాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.

కంటి వెలుగు శిబిరాల తనిఖీ

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా నల్గొండ పట్టణంలోని బొట్టు గూడ,మాన్యం చెల్కలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేశారు పరీక్షల వివరాలు,కళ్లద్దాలు పంపిణీ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రేఖ పదవీకాలం పొడిగింపు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ రేఖ పదవీకాలం పొడిగిస్తూ. రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావుమంగళవారం ఉత్తర్వులను విడుదల చేశారు. ఆచార్య ఆర్ రేఖ 13 మార్చ్ 2024 వరకు ప్రిన్సిపాల్‌గా కొనసాగనున్నారు.